సంపుటం 11 సంచిక 344 100972 స్థాపితం 1925 రిజిష్టరు నంబరు 45

గోలకొండపత్రిక

26—12—1958 హైదరాబాద్ శుక్రవారం సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం.ఏ. 6 పేజీలు 7 నయాపైసలు

కేంద్ర ప్రభుత్వోద్యోగుల వేతనాలు

పాట్నా, డిసెం 25: కేంద్ర ప్రభుత్వ రెవిన్యూ, పౌరవ్యవహారాల మంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి నేడిక్కడ కేంద్ర ప్రభుత్వోద్యోగుల సమావేశంలో ప్రసంగిస్తూ కేంద్ర పే కమిషన్ సిఫార్సుల్ని ప్రభుత్వం సానుభూతితో పరిశీలిస్తుందన్నారు. ప్రతి సిఫార్సు ప్రభుత్వంపై భారాన్ని వేస్తుందనీ, అయినా ఆ నివేదిక పరిశీలనలో జాప్యం జరగదనీ ఆయనన్నారు. అన్ని అంశాలనూ బాగా పరిశీలించి ఒక నిర్ణయానికి రావడంలో పే కమిషన్‌కు కొంతకాలం పట్టవచ్చునని, అంత మాత్రాన జాప్యం జరుగుతుందని విమర్శించడం అన్యాయమనీ తెలియనన్నారు.

ఇండియా కాల్వనీటిపై పాకిస్తాను హక్కు!

కరాచీ, డిసెం 25: పాకిస్తాన్ అధ్యక్షుడు జనరల్ అయూబ్ ఖాన్ పాకిస్తాన్ వ్యవస్థాపకుడు జిన్నా జన్మదినోత్సవం సందర్భంగా జరిగిన బహిరంగసభలో ప్రసంగిస్తూ కాశ్మీర్ భవిష్యత్తు నిర్ణయానికి ప్లెబిసైట్ జరపడానికి "అంతర్జాతీయ సంస్థలముందు అంగీకరించిన భారతదేశం" తన వాగ్దానాన్ని వెనక్కిపోవలే తాము కోరుతున్నామన్నాడు. అక్రమిత కాశ్మీర్‌లోని తమ సోదరులు పడుతున్న బాధల్ని ఎంతో కాలం చూస్తూఉండలేమనీ, తమ ఓర్పుకు పరిమితి ఉంటుందనీ అయూబ్ ఖాన్ అన్నాడు. కాలువనీటి వివాదం కూడ పాకిస్తాన్‌కు జీవన్మరణ సమస్య అన్నాడు. ఇండియా నిలిపివేస్తానన్న నీటి సరఫరాను పొందేహక్కు తమకున్నదన్నాడు.

అణుప్రయోగాల నిషేధంపట్ల అమెరికా, బ్రిటన్‌ల విముఖత్వం

ఆధునిక వైద్యంతో బాటు దేశీయవైద్య విధానాల అభివృద్ధి

చౌకరకం వైద్యవిధానం గ్రామీణ ప్రజల్ని ఆకర్షిస్తుందని ఆరోగ్య మంత్రి కర్మార్కర్

కలకత్తా, డిసెంబరు 25

ఆధునిక వైద్యంతోబాటు దేశీయ వైద్య విధానాలను అభివృద్ధి చేయవలసి ఉన్నదని కేంద్ర ఆరోగ్య మంత్రి శ్రీ డి. వి. కర్మార్కర్ నేడిక్కడ అన్నారు.

భారతీయ వైద్య విధానాలరాష్ట్రీయ బోర్డుల నాల్గవ సమావేశాన్ని ప్రారంభిస్తున్న శ్రీ కర్మార్కర్ అన్నివైద్య విధానాలనూ ప్రోత్సహించవలసి ఉన్నా అందు చౌకఅయిన దాన్ని ప్రజలు— ముఖ్యంగా గ్రామాలలోని పేదలు—ఆమోదించగలరన్నారు. గ్రామాలలో ఆధునిక డాక్టర్లు యింకా తక్కువగా ఉన్నందున అక్కడ ఆయుర్వేదం, తదితర భారతీయ వైద్య విధానాలు ఎక్కువ ప్రచారంలో ఉన్నవి. అందువలన రోగాల చికిత్సకు అన్ని విధాలైన మందులనూ స్వీకరించారు.

రోగం వచ్చిన తరువాత దానికి చికిత్స చేయడంగాక అసలు రోగం రాకుండా నిరోధించడానికే ప్రయత్నించాలని ఆయన సమావేశానికిహాజరైన వారిని కోరారు.

ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన ఆంధ్ర ఆయుర్వేదబోర్డు అధ్యక్షుడు డా॥ ఆచంట లక్ష్మీపతి ఆధునిక వైద్యంలో అనేక కళాశాలల్ని నెలకొల్పుతున్నారనీ, కాని అక్కడ ఆయుర్వేదమందుల్ని గురించి ప్రస్తావించనైనా చేయరనీ విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వాల సహాయంపై నెలకొల్పబడిన ఆయుర్వేద మరియు యునానీ కళాశాలలు ప్రభుత్వ ధనం ఎక్కువగా ఖర్చవడానికి తోడ్పడే "ఖరీదైన మందుల్ని" సృష్టించలేదని ఆయనన్నారు. అందువలన యీ సమావేశం ఆయుర్వేదం, యునానీ సాధ్యమైనంత వరకూ స్వయం పోషకాలుగా ఉండేటట్లు శక్తి వహించాలని, తగు మార్గాల్ని అన్వేషించాలనీ ఆయనన్నారు,

ఆయుర్వేదం, యునానీ వైద్య విధానాలపై ప్రభుత్వ ప్రస్తుత విధానం విప్లవాత్మకమైన మార్పుకు గురికావాలనీ, ప్రతి వైద్య విధానమూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రోత్సాహంతో అభివృద్ధి చెందడానికిగాను ఎట్టి విచక్షణా లేకుండా అన్నిటికీ సమాన అవకాశాల నివ్వాలనీ ఆయన కోరారు.

ఈ సమావేశానికి దేశంలోని వివిధ ప్రాంతాలనుండి సుమారు 800 మంది ప్రతినిధులు హాజరైనారు.

బొంబాయితో కూడిన సంయుక్త మహారాష్ట్రం ఏర్పడక తప్పదు

కొల్హాపూర్ లో శ్రీజయప్రకాశ్ ప్రసంగం

కొల్హాపూర్, డిసెం 25

ద్విభాషా బొంబాయిరాష్ట్రీయవ్యవస్థ భగ్నం కాక తప్పదు; సంయుక్త మహారాష్ట్రం రాకనూతప్పదని సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ నిన్న యిక్కడొక బహిరంగ సభలో ప్రసంగిస్తూఅన్నారు. ద్విభాషా రాష్ట్ర నిర్మాణం అననుకూలమయినదనీ దీనివల్ల మహారాష్ట్రులకు, గుజరాతీలకు లాభం లేదనీ తెలిపోయింది; కాగామహారాష్ట్ర, గుజరాతీరాష్ట్రాలు వేర్వేరుగా ఏర్పాటు కావాలని శ్రీ జయప్రకాశ్ భావించారు.

అన్ని రాష్ట్రాలూ భాషా ప్రాతిపదికమీద ఏర్పడినప్పుడు బొంబాయి రాష్ట్రంకోసం వేరే సిద్ధాంతం కూడదని ఏర్పాటు కావలసి ఉండే మహారాష్ట్రంలో బొంబాయి నగరం చేరాలనీ అది మహారాష్ట్రులదేనని శ్రీ జయప్రకాశ్ తెలిపారు.

ద్విభాషా బొంబాయి రాష్ట్రాన్ని విభజించాలన్న తీర్మానం పార్లమెంటు ముందుకు వస్తే ఏకగ్రీవామోదం పొందకపోయినా మెజార్టీ ఆమోదంపొందగలదని ఆయనవిశ్వాసం వెల్లడించారు. మహారాష్ట్ర ప్రజలు ప్రతికతుల్ని తిట్టి దుమ్మెత్తిపోయరాదనీ వారి హృదయాలను ప్రేమపూర్వకంగా ఆకర్షించుకోవాలనీ ఆయన కోరారు.

ఇక్కడ శ్రీ జయప్రకాశ్ ప్రజాసోషలిస్టు కార్యకర్తల సమావేశంలో కూడా మాట్లాడుతూ 80శాతంప్రజలు వ్యవసాయంమీద బ్రతుకుతున్న మన దేశంలో వ్యావసాయిక సామ్యవాదాన్ని సృష్టించాలనీ లేకుంటేకమ్యూనిజం, నియంతృత్వం తప్పక వ్యాపిస్తాయనీ హెచ్చరించారు.

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు

సెలవుల వివరాలు

హైదరాబాద్, డిసెం 25

ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకయి ఈ దిగువ సెలవులు ప్రకటింపబడినవి. వేసవి సెలవులు ఏప్రిల్ 20 నుండి జూన్ 12 వరకు అక్టోబర్ 8 నుండి అక్టోబర్ 8 వరకు మరో విధమైన సెలవు. డిసెంబర్ 26 నుండి డిసెంబర్ 31 వరకు క్రిస్టమస్ సెలవులు.

ఆదివారాలు పేనాల్టిమేట్ శనివారాలు కాక మరో ఇరువది ఇతర సెలవులు గూడా కోర్టుకు కలవు.

మహిళల కవితా గాన కార్యక్రమము

హైదరాబాద్, డిసెం 25

గతరాత్రి గాంధిభవన్‌లో మహిళల కవితా గాన కార్యక్రమానికి ప్రఖ్యాత ఫిలిం స్టార్ వీణ అధ్యక్షత వహించినది. వివిధ కవుల కావ్య ఖండికల మరో సినీతార నిగార్ సుల్తానా శ్రావ్యంగా చదివి వినిపించినది. స్థానిక కవులు తమ రచనల చదివి వినిపించారు. పంచాయత్‌ఫిలిం మ్యూజిక్ డైరెక్టర్ ఇఖ్బాల్ ఖురేషి ఆ ఫిలింలోని కొన్ని "హిట్"ల పాడి వినిపించారు.

విమానప్రమాదంలో పాతికమంది మృతి

వియన్నా, డిసెం 25

ఏర్ ఫ్రాన్స్ విమానం ఒకటి స్విచాట్ విమానాశ్రయంవద్ద కూలిన ప్రమాదంలో మండిపోయింది. దానిలో ఉన్నవారంతా మరణించారని తెలుస్తున్నది ఆస్ట్రియా వార్తా సంస్థ సమాచారం ప్రకారం ఆ విమానంలో 25మంది ప్రయాణీకులు, ఆర్గురు వైమానికులూ ఉన్నారట. ఫ్రెంచి వర్గాలప్రకారం అందులోని ప్రయాణీకుల సంఖ్య 28.

గ్యాస్ సిలెండర్ ప్రేలి ముగ్గురి మృతి

బొంబాయి, డిసెం 25

గాలిబుడగల్లో నింపే గ్యాసుతో కూడిన సిలెండరు ఒకటి యీవేళ తెల్లవారుజామున 2 గంటల ప్రాంతమున ప్రేలిపోయిన ప్రమాదంలో ముగ్గురు చనిపోయారు; మరోఆర్గురు గాయపడ్డారు. బొంబాయి సమీపంలోని శాంతాక్రజ్‌లోగల నేకెడ్ హార్ట్సు చర్చి ప్రాంతంలో యీప్రమాదం జరిగింది.

ఈ ప్రేలుడు ప్రమాదంలో మరణించినవారు లెలూన్లు అమ్మేవాడు, అతనిఅసిస్టెంటు, ఒక కుర్రవాడు.

1914నుండి జర్మన్లకు శాంతి మృగ్యం

అడినోవర్ క్రిస్మస్ సందేశంలో ప్రస్తావన

బాన్, డిసెం 25

1914నుండి జర్మన్ ప్రజలు నిజమైన శాంతినే కోరేవారని ప్రపస్తి కన్నట్లు నేడు క్రిస్టియన్ నుద్దేశించి క్రిస్మస్ సందేశమిస్తూ పశ్చిమ జర్మనీ ఛాన్సెలర్ డా॥ కోన్రాడ్ అడినోవర్ ఒక రేడియో బ్రాడ్‌కాస్టులో అన్నాడు-

1914లో నిజంగా శాంతి, ప్రశాంతత, భద్రతాస్థితి ఉండేవి- ఈనాడు ఒకచో ఏకాగ్రతతో కూర్చొని ఆలోచించుకుంటే నాటిస్మృతులన్నీ తలపునకు వస్తాయిఅని అడినోవర్ ప్రస్తావించాడు—మొదటి ప్రపంచ యుద్ధం-జర్మన్ పరాజయం, ద్రవ్యోల్బణం వాతావరణం, క్రమంగా జర్మనీ అభ్యున్నతి-యీవ్యవహారాలన్నీ అడినోవర్ తన ప్రసంగంలో ప్రస్తావించాడుకూడా-రెండో ప్రపంచ సంగ్రామంలో జర్మనీపూర్తిగా సర్వనాశనం కావడాన్ని ఆయన పేర్కొన్నారు- తిరిగి జర్మనీ రెక్కొంది- పునర్నిర్మాణము సాధించబడింది-ఆర్థిక సాంస్కృతిక, రాజకీయ జీవితం జర్మనీలో నిర్మింపబడింది అని ఆయన అన్నాడు-

కాని 1914 నుండి భయోత్పాతం మిగిలిపోయినది—శాంతిమృగ్యమైంది- అప్పటినుండి యీనాటి వరకూ జర్మన్లకు నిజమైనశాంతి లభించలేదు అని అడినోవర్ అన్నాడు-

వలసపాలన నుండి ఆఫ్రికా ప్రజల విముక్తి

ప్రపంచంలో శాంతి స్నేహ వాతావరణాన్ని పెంపొందింప గలదని ప్రధాని నెహ్రూ

న్యూఢిల్లీ, డిసెం 25

ఘనా ప్రధాని ఎన్ క్రుమా గౌరవార్థం ఇవ్వబడిన విందులో ప్రధాని నెహ్రూ ప్రసంగిస్తూ ఆఫ్రికాలో జాగరితమౌతున్న ప్రజాశక్తికి తగు అర్హమైన స్థానం లభించవలెనని స్నేహశాంతియుత వాతావరణంలో ఈప్రజ అభివృద్ధి చెందు అవకాశాల ఇవ్వాలి కాని వీనిని అణచప్రయత్నించడంవల్ల విపరీత పరిణామాలు కలుగగలవని పేర్కొన్నారు

ఘనా ప్రధాని రాకవల్ల ఉభయ దేశాల స్నేహసంబంధాలు బలపడగలవని అన్నారు.

శ్రీ ఎన్ క్రుమా మాట్లాడుతూ ఆఫ్రికాలో ఘనా స్థానం శిష్టమైనదని ఆఫ్రికా ఖండ ప్రజల విముక్తికి ఇది తోడ్పడగలదని ఈ ఖండంలో వలసతత్వ నిర్మూలనవల్లనే శాంతికి దోహదం చేకూరగలదని అన్నారు.

సోవియట్ విదేశాంగ మంత్రి గ్రోమికోభావం

ఆదేశాలు ఎన్నటికీ ప్రయోగాల్ని విరమించకుంటే రష్యాకూడ అన్ని ప్రయోగాలనూ జరుపుతుందనిసుప్రీంసోవియట్ సమావేశంలోప్రకటన

మాస్కో, డిసెంబరు 25

సోవియట్ విదేశాంగ మంత్రి ఆండ్రీ గ్రోమికో నేడు సుప్రీం సోవియట్ (పార్లమెంట్) సంయుక్త సమావేశంలో కొందరు సభ్యులడిగిన ప్రశ్నలకు జవాబిస్తూ బ్రిటన్, అమెరికాలు ఎప్పటికీ అణు ప్రయోగాల్ని నిలిపి వేయకుంటే ఆ దేశాలు ఎన్ని ప్రయోగాలు జరుపుతాయో అన్నిటినీ జరపడానికి రష్యా పూనుకొంటుందని ప్రకటించారు.

సోవియట్ ప్రభుత్వం కొంతకాలం అణు పాటవ పరీక్షల్ని నిలిపివేస్తిదనీ, అయితే అమెరికా, బ్రిటన్‌లు అలా చేయడానికి నిరాకరించినవనీ ఆయనన్నారు. జెనీవాలో నిపుణుల సమావేశానంతరం అమెరికా, బ్రిటన్‌లు కొత్త ప్రయోగాల్ని ప్రారంభించినవి. దీనినిబట్టి ఆ అగ్రరాజ్యాల ప్రభుత్వాలకు అణు ప్రయోగాల్ని నిలిపివేయాలనే భావంలేనట్లు తెలుస్తున్నది. సోవియట్ విరమణను అవకాశంగా తీసుకొని ఆ దేశాలు ప్రయోగాల సంఖ్యను పెచ్చించినవి కూడ. తన రక్షణకుగాను రష్యా మళ్ళ ప్రయోగాలకు పూనుకొనవల్సి వచ్చింది.

అమెరికా, బ్రిటన్‌లు 1959 మార్చి 1 వరకూ జరిపిన ప్రయోగాల స్థాయికి వచ్చేవరకూ రష్యా అణు ప్రయోగాల్ని తీవ్రంగా కొనసాగించవలసి ఉంటుందని గ్రోమికో అన్నారు.

తరువాత జెనీవాలో జరుగుతున్న నిపుణుల సమావేశం విషయం ప్రస్తావించి కొన్ని అంశాలపై ఒప్పందం కుదిరినా, సోవియట్ ప్రతిపాదనలోని మూల పరిస్థితులను అమెరికా, బ్రిటన్‌లు ఆమోదించడం లేదని ఆయనన్నారు.

బ్రిటన్ అమెరికాలు ఒక్క సంవత్సరంపాటు పరీక్షల్ని విరమించడానికి అంగీకరిస్తున్నవి, అనగా పూర్తిగా విరమించడానికి అంగీకరించడం లేదు. ఆ సంవత్సర కాలంలోనూ యింతవరకూ జరిగిన ప్రయోగాల ఫలితాల్ని సమీక్షించడం జరగవచ్చు

నిరాయుధీకరణపైకూడ ఒప్పందం కుదరలేదు, బహుశా ఆయుధ యుద్ధాన్ని విస్తృతం చేయాలనేది వారి అభిమతంకావచ్చునని గ్రోమికో అన్నారు.

ఎన్‌క్రుమాపైనెహ్రూ-గాంధీజీరచనలప్రభావం

తమకుఇవ్వబడిన విందులో వెల్లడి

న్యూఢిల్లీ, డిసెం 25

నెహ్రూ వ్రాసిన గ్లింప్సెస్ ఆఫ్ దివర్ల్డ్ హిస్టరీనిచదివినప్పుడు నెహ్రూ ఆఫ్రికావైపు ఎందుకుఉండగూడదని తమకు అనిపించినదనీ ఘనా ప్రధాని ఎన్‌క్రుమా ఇక్కడ తెలిపారు.

వీరు తమ జీవితంపై నెహ్రూ మరియు గాంధీజీ రచనలు లాలా ప్రభావాన్ని కలిగించాయని పేర్కొన్నారు. తాము ఈ భారత దేశ పర్యటనలో ఇంకా ఎక్కువ విషయాల గ్రహించగలమనిఆశిస్తున్నామన్నారు.

ఎన్‌క్రుమా యువైఛెడ్‌స్టేట్సులో విద్యాభ్యాసం చేస్తున్నప్పుడు నెహ్రూవ్రాసిన ప్రపంచ చరిత్ర సందర్శనను చదివారు.

ఆఫ్రికారాజ్యాలన్నిటి విమోచనానికి కృషి

ఘనా ప్రభృతి స్వతంత్రదేశాల పూనికపై ప్రధాని నక్రుమా వివరణ

న్యూఢిల్లీ, డిసెం 25

ఘనా ప్రధాని డా॥ నక్రుమా నేడిక్కడ తన గౌరవార్థం ఢిల్లీలోని ఆఫ్రికా విద్యార్థుల సంఘం ఏర్పాటు చేసిన సన్మానసభలో ప్రసంగిస్తూ ఆఫ్రికా ప్రజలు ఎట్టి రహస్యాలూ లేకుండా ఘనా యితర స్వతంత్ర ఆఫ్రికా దేశాలతో సంప్రతించి మొత్తం ఆ ఖండంలోని అన్ని దేశాలకూ విముక్తిని కలిగించడానికి ప్రయత్నిస్తున్నట్లు ప్రపంచానికి చెబుతున్నారన్నారు.

ప్రస్తుత ఆఫ్రికాను ఆరు వలసతత్వ దేశాలుపరిపాలిస్తున్నవన్నారు. "మీరు ఆఫ్రికా పటాన్ని పరిశీలిస్తే కొన్ని దివిన్లు కృత్రిమమైనవిగా కనిపిస్తాయి. వాటిని తొలగించి ఆఫ్రికా ప్రజల ఐక్యతకు కృషిచేయాలి. ఘానా-గినీల లీనీకరణను ఏ శక్తీ అడ్డగించలేదు." అని ఆయనన్నారు.

ఆఫ్రికాలో రాజకీయ చైతన్యానికి భారతదేశ ప్రోత్సాహమే కారణమని ఆయనన్నారు. మహాత్మా గాంధీ అహింసా సిద్ధాంతాన్ని తాము స్వీకరించామన్నారు.

రాజకీయ, ఆర్థిక సమైక్యతా కృషి నేడు ఆఫ్రికాలో జరగవలసి ఉంది. ఈ సమస్యను ఎదుర్కోడంలో ఘానా యితర దేశాలలోని అనుభవాన్ని గ్రహించ గోరుతున్నది.

ఘానా ప్రధాని యీ సన్మాన సభలో పాల్గొనే ముందు "ఇండియా 1958" ప్రదర్శనాన్ని సందర్శించారు.

భారత సాంఘిక సేవా సంస్థ

ఆంధ్రప్రదేశ్ శాఖ కృషి

హైద్రాబాద్, డిసెం 25

భారత సాంఘిక సేవా సంస్థ ఆంధ్రప్రదేశ్ శాఖవారు వివిధ ప్రాంతాల్లో శాఖలను ఏర్పాట్లు చేయడానికి ఒక ఉద్యమాన్ని ప్రారంభించారు.

రాష్ట్రశాఖ అధ్యక్షుడు రాష్ట్ర సహకార మంత్రి నవాబ్ మెహదీ నవాజ్ జంగ్ ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ జిల్లాల్లో పర్యటిస్తూన్నారు. ఆయన 27 వ తేదీ సాయింత్రం వాత్లేరులో సాంఘిక కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తారు.

రాష్ట్ర శాఖ కార్యదర్శి శ్రీ జానకీ ప్రసాద్ యీ సాయింత్రమే వాత్లేరు వెళ్ళారు. డిసెంబరు 29 న మరో సాంఘిక కార్యకర్తల సమావేశం గుంటూరులో జరుగుతుంది.

రాష్ట్ర శాఖ అధ్యక్ష కార్యదర్శులు విశాఖ గుంటూరు జిల్లాల్లో యీ సందర్భంగా విస్తృత పర్యటన జరుపుతారు.

స్త్రీని హింసించి నగల అపహరణ

లంబాడీ దొంగల జట్టు చర్య

హైద్రాబాద్, డిసెం 25

లంబాడీల జట్టు దొంగలు డిసెంబర్ 15 వ తేదీ రాత్రి జహీరాబాద్ తాలూకాలోని ఒక గ్రామంలో మాణయ్య అనేవాని యింటిలోపడి అతని భార్యను కొట్టి కొన్ని ఆభరణాలను అపహరించారు.

ఇంటిలోని వారంతా నిద్రిస్తుండగా ఆ దొంగలు ప్రవేశించి మాణయ్య భార్యను లేపి పిస్టోల్ తాళాలయివ్వమన్నారు. ఆమె నిరాకరించగా కొట్టి ఆమె వంటిపై నగల్ని తీసుకొన్నారు. ఈ లోగా ఆమె కేకలకు గ్రామస్థులు వచ్చారు. లంబాడీలు పారిపో ప్రయత్నించారు. అయితే గ్రామస్థులు వారి వెంటబడి ఒకనిని పట్టుకొన్నారు. పోలీసులు అతనిని అరెస్టు చేసి మిగిలినవారి కొరకు గాలిస్తున్నారు. ఆమెను ఆసుపత్రిలో చేర్చారు.

లోచంటి- బడ్గిపాడు గ్రామాల మధ్య రాములు అనే ఉపాధ్యాయునిపై బడిన యిద్దరు దొంగలు అతనివద్ద గల రొక్కం తీసుకొని పారిపోయారు. (ఎ.ఎస్.ఎస్.)

ఎన్.జి.ఓ.లకు బస్ కన్సెషను

ఉపసంహరించుకోవాలని ప్రభుత్వ సంకల్పం

హైద్రాబాద్, డిసెంబరు 25

నగరంలోఎన్-జి-ఓలకు యిచ్చేబస్ ఫేర్ కన్సెషన్‌ను ప్రభుత్వం ఉపసంహరించుకోవచ్చునని తెలుస్తున్నది.

ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాత ఎన్-జి-ఓ-ల యిండ్లు చాలదూరంలో ఉండటంవలన యీ సౌలభ్యం యివ్వబడింది.

ఈ టికెట్ ఛార్జీల విషయమై కొంత సబ్సిడిని ప్రభుత్వంరోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్‌కు యిస్తున్నది. పే కమిటీ సిఫార్సులవలన ప్రభుత్వం అధిక ఖర్చుకు సిద్ధపడవలసి ఉంటుంది గనుక యీ సౌలభ్యం ఉపసంహరించుకోవాలనే ప్రతిపాదన వచ్చింది.

పాకిస్తాను పట్ల దృఢమైన విధానం

భారత ప్రభుత్వానికి జనసంఘ అభ్యర్థన

బెంగుళూరు, డిసెం 25: భారతీయ జనసంఘ కార్యవర్గం నేడొక తీర్మానంలో పాకిస్తాన్‌పట్ల దృఢమైన, వాస్తవిక విధానాన్ని కలిగి ఉండాలనీ, పాకిస్తాన్ దురాక్రమణ చర్యల్ని అరికట్టి దేశ ప్రజలలో విశ్వాసాన్ని కల్గించాలనీ భారత ప్రభుత్వాన్ని కోరింది.

ఇండో-పాక్ సంబంధాలను ప్రస్తావించి పాకిస్తాన్ ఏర్పడిన పరిస్థితుల దృష్ట్యా సంబంధాలు తెడిసిపోవడం వహజమేనని ఆ తీర్మానంలో పేర్కొనబడింది. గత మార్చినుండి సరిహద్దులో ఎడతెగని కాల్పుల్ని పాకిస్థాన్ ప్రారంభించడంతో పరిస్థితి మరీ అధ్వాన్నంగా తయారయింది.

డా॥ రాధాకృష్ణన్, మీనన్‌లతో నుక్రుమా చర్చలు

న్యూఢిల్లీ, డిసెం 25

ఘనా ప్రధాని డా। క్వామే నుక్రుమా ఈ ఉదయం ఉపరాష్ట్రపతి డా॥రాధాకృష్ణన్‌ను కలిశారు-ఆతరువాత ఆయన రక్షణమంత్రి శ్రీవి-కె-కృష్ణమీనన్‌తో కూడా సమాలోచనలు జరిపారు—

బస్సుప్రమాదంలో ఆర్గురిమృతి

శాంటియాగో(చిలీ), డిసెం 25

క్విటిరాస్ ఏర్‌ఫోర్స్ బేస్‌నుండి బయలుదేరి శాంటియాగో పోతున్న బస్సు గతరాత్రి ప్రమాదవశాత్తు తలక్రిందులైనందున ఆరుగురు చనిపోయారు. మరో 34 మంది తీవ్రంగా గాయపడ్డారు.

సరిహద్దు ప్రజల భద్రతకు తగు చర్యలు

కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు గైకొంటాయని అస్సాం గవర్నర్ ఫజల్ అలీ ప్రకటన

కరీంగంజ్, డిసెం 25

అస్సాం గవర్నర్ శ్రీ ఫజల్ అలీ నేడిక్కడ తనకు కరీంగంజ్ మునిసిపాలిటీ సమర్పించిన సన్మాన పత్రానికి జవాబిస్తూ సరిహద్దు ప్రజల భద్రతకు కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వం సాధ్యమైన అన్ని చర్యలనూ గైకొంటున్నవనీ, భారత సరిహద్దుకు నష్టాన్ని కల్గించే బెదిరింపులు, దురాక్రమణ చర్యల్ని ఎదుర్కొనడానికి నిర్ణయించబడిందనీ అన్నారు.

సరిహద్దులో పాక్ దళాల ఎడతెగని కాల్పులు సరిహద్దు ప్రజల సహజ జీవనానికి అవరోధాన్ని కల్గిస్తున్నవని ఆయనన్నారు. ఈ కాల్పుల సంఘటనల సందర్భంగా సూర్మానదీ ప్రాంతంలోని ప్రజలు, భంగా, సుతర్‌కండి, మొహిషాసన్, లాటు ప్రాంతాల ప్రజలు చాల ధైర్యాన్ని కనబర్చినారని అయనన్నారు. కరీంగంజ్ ప్రజలు కూడ అట్టి పరిస్థితిని ఎదుర్కోవలసి వస్తే భయపడి పోరని ఆశిస్తున్నానన్నారు.

సరిహద్దులోని తుకెర్ గ్రామాన్ని చూసి అది భారతదేశ అంతర్భాగమని గవర్నర్ అన్నారు.

కరీంనగర్ జిల్లా కమ్యూనిస్టు పార్టీ మహాసభ

జిల్లా ప్రధాన సమస్యల చర్చ

హైద్రాబాద్, డిసెంబర్ 25

కరీంనగర్ జిల్లా కమ్యూనిస్టు పార్టీ మూడవ మహాసభ వేములవాడలో ఈ నెల 15 నుండి 19 వరకు జరిగినది. ఇందు చండ్రి రాజేశ్వరరావు బద్దం ఎల్లారెడ్డి మున్న గు ప్రముఖ నాయకులు పాల్గొన్నారు.

కరీంనగర్ జిల్లా ప్రజలు ఎదుర్కొంటున్న ప్రముఖ సమస్యలు ఈ సభలో చర్చింపబడినవి. 17 వ తేదీన పెద్ద ఊరేగింపు తీయబడి శ్రీ అమృతలాల్ శుక్ల అధ్యక్షతన బహిరంగసభ జరిగినది. సాంస్కృతిక ప్రదర్శనం గూడా ఏర్పాటు చేయబడినది 19 వ తేదీన 51 మంది సభ్యులుగల జిల్లా కమ్యూనిస్టు పార్టీ కౌన్సిల్ ఎన్నిక యినది. ఖమ్మంలో జరుగనున్న ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు పార్టీ మూడవ మహాసభకు ఈ జిల్లానుండి అమృతలాల్ శుక్ల అమర్ భారతి కె ఆనందరావు గారలు డెలిగేట్లుగా ఎన్నికయినారు.

ఆంధ్రప్రదేశ్ ద్వితీయ నాటికల పోటీలు

పామర్రు, డిసెం 25

1959వ సంవత్సరము జనవరి 7,8, 9,10,11 తేదీలలో ఆంధ్రప్రదేశ్ ద్వితీయ నాటికల పోటీలు లలిత కళా సమితి యాధ్వర్యమున జరుగును. జనవరి 7వ తేది ఉదయము శ్రీ డి—వి—సుబ్బారావుగారు ప్రారంభ మహోత్సవమును జరిపెదరు. కవిసార్వభౌమ శ్రీ శ్రీ పాదకృష్ణమూర్తిశాస్త్రిగారు సభాధ్యక్షత వహింతురు.

బారిష్టరు శ్రీలింగం వీరభద్రయ్య చౌదరిగారు అధ్యక్షతను శ్రీగొట్టిపాటి బహ్మయ్యగారికి శ్రీశ్రీ పాదకృష్ణమూర్తిశాస్త్రిగారికి శ్రీవల్లభనేని రామబ్రహ్మంగారి అధ్యక్షతను శ్రీ వెంపటి రాధాకృష్ణగారికి శ్రీ కన్నెకంటి వీరభద్రాచార్యులుగారికి, శ్రీచిట్టా బాలకృష్ణశాస్త్రిగారి అధ్యక్షతను శ్రీ వెంపటి పురుషోత్తంగారికి శ్రీవి-శ్రీరామమూర్తిగారికి సన్మానము జరుగును. శ్రీకొలాలిఅంజనేయులుగారి అధ్యక్షతను లలిత కళాసమితి చతుర్థ వార్షికోత్సవము శ్రీ యస్- టి- రామారావుగారి అధ్యక్షతను బహుమతి ప్రదానోత్సవము, హిందీ ప్రేమిమండలి హ్యాక్షోత్సవము,భువనవిజయము కవిరాజ వర్ధంత్యుత్సవము, ఆంధ్రదేశ గ్రంథాలయ సేవకసంఘ కౌన్సిలు సమావేశము జరుగును.

మార్చిలోగా అణ్వస్త్ర ప్రయోగాల నిషేధంపై ఒప్పందం

వాషింగ్టన్, డిసెం 25

అణ్వస్త్ర పాటవ ప్రయోగ నిషేధంపైకంట్రోలును విధిస్తూ ఒక అంతర్జాతీయ ఒప్పందం వచ్చే మార్చిలోగా కుదిరే అవకాశం ఉన్నట్లు అమెరికా అధికారులు భావిస్తున్నారు- జెనీవా చర్చలలో పాల్గొన్న అమెరికన్ ప్రతినిధులు అణ్వస్త్ర ప్రయోగ నిషేధానికై రష్యాకుగల వాంఛను స్టేటు శాఖకు తెలియబరిచారట-

మొత్తం అమెరికా, బ్రిటన్లకు కలిసి ఎన్ని అణ్వస్త్రాలున్నాయో అన్ని అణ్వస్త్రాలు తమకు ఉన్నట్లు రష్యా ప్రతినిధి వర్గం తెలియబరుస్తున్నదట- కనుక ఇప్పుడు వెనకబడి ఉండడమనే భావంలేదు కాబట్టి అంతర్జాతీయఒప్పందానికి రష్యా ముందంజ వేయగలదనే అమెరికన్ నిపుణులు భావిస్తున్నారు—

ఆంధ్రప్రదేశ్ సంగీత, నృత్యనాటకోత్సవములు 1959

1959 జనవరి 2 వ తేదీ నుండి ఫిబ్రవరి 7 తేదీ వరకు

ఎగ్జిబిషన్ థియేటరు, హైదరాబాద్ నందు జరుపబడును

ప్రత్యేక కార్యక్రమములు: పృథ్వితియేటర్స్; మరియు లిటిల్ బ్యాలెట్ ట్రూప్ (బొంబాయి) కమలాలక్ష్మణ్, (నృత్యము) అల్లాథర్ బ్రదర్స్ (సంగీతము) గజానన్ రావు జోషి (సంగీతము) మరియు రాష్ట్రములోని ప్రఖ్యాత గాయకులు.

పోటీలు: కర్నాటక్ & హిందుస్థానీ సంగీతము (గాత్రసంగీతము)

కూచిపూడి నాట్యం మరియు తెలుగు & హిందూస్థానీలో నాటికలు.

ఆంధ్రనాటకకళాపరిషత్ సెషన్స్

(రు. 100/- విరాళమిచ్చినవారికి (3 సీట్లుగల సోఫా)

ప్రవేశరుసుము:

సీజన్: రు. 50/-; 30/-; 20/ ; 10/-;

ప్రతిరోజు; రు. 10/-; 5/-; 3/-; & 1/-;

బుకింగ్ ప్రదేశములు: ఎగ్జిబిషన్ ఆఫీసు, హైదరాబాద్. (ఫోన్: 4553)

నాట్య సంఘమ్, కింగ్స్‌వే, సికిందరాబాద్ (ఫోన్: 6284.)

అదిలాబాద్ జిల్లాలో పంటలకు నష్టం

హైదరాబాదు, డిసెం 25

అదిలాబాద్ జిల్లా కాంగ్రెసుకమిటీ కార్యదర్శి శ్రీ ఆర్. బాబు నేడొక ప్రకటనలో జిల్లాలో ముఖ్యంగా ఆసిఫాబాద్, సిర్పూర్ తాలూకాలలో ఆ మధ్య వచ్చిన వరదలు, యీ మధ్య తెగుళ్ళవలన పంటలకు చాల నష్టం సంభవించినదన్నారు.

ఈ విషయమై ప్రభుత్వం తగుచర్యల్ని గైకొనకుంటే గ్రామీణ ప్రజలు త్వరలో కాటక పరిస్థితుల్ని ఎదుర్కొవలసి వస్తుందని ఆయన హెచ్చరించారు.

సైప్రస్‌లో కర్ఫ్యూలేదు

నికోసియా, డిసెం 25

కొన్ని నెలలక్రితం గ్రీకు సైప్రాయిట్ యువకుల పై విధించబడిన కర్ఫ్యూ ఉత్తర్వు నేటి ఉదయం ఎత్తివేయబడింది—

ప్రస్తుతం సైప్రస్‌లో కర్ఫ్యూ లేదు-

వచ్చే జనవరి 26 న కరాచిలో బగ్దాద్ కూటమి రాజ్యాల సమావేశం

కరాచి, డిసెంబర్ 25

జనవరి 26 వ తేదీన బగ్దాద్ ఒప్పందపు మంత్రి మండలి సమావేశం కరాచిలో జరుగుతుంది.

బగ్దాద్ ఒప్పందపు సెక్రెటేరియట్ సహకారంతో పాకిస్తాన్ విదేశాంగ మంత్రాంగంవారు ఈ సమావేశానికి తగు ఏర్పాట్లు చేస్తున్నారు. బగ్దాద్ కూటపు మంత్రి మండలి సమావేశానికి ముందుగా జనవరి 16 న సైనిక ఉపసంఘం, ఆర్థిక ఉపసంఘం మరొక ఉపసంఘం సమావేశం కాగలదు.

ఈ సమావేశాలకు ఇరాన్, టర్కీ ప్రభృతులు తమ దేశాల ప్రతినిధి వర్గాలకు నాయకత్వం వహించగలరని పాకిస్తాన్ ప్రతినిధి వర్గానికి పాక్ విదేశాంగ మంత్రి ఎల్. ఖాదర్ బ్రిటిష్ ప్రతినిధి వర్గానికి ఆ దేశపు విదేశాంగ మంత్రి సెల్విన్ లాయిడ్ నాయకత్వం వహించగలరు. ఇక యునైటెడ్ స్టేట్సు స్టేటు సెక్రెటరి డల్లస్ ఈ సమావేశానికి పరిశీలకునిగా హాజరు కావచ్చునని భావింపబడుచున్నది- బగ్దాద్ ఒప్పందంలో ఇరాక్ సభ్య దేశమైనా ఇరాన్ ఈ సమావేశంలో పాల్గొనలేదని చెప్పవచ్చును. దీని సభ్యత్వ కాలం వచ్చే సంవత్సరం ఫిబ్రవరితో సమాప్తం కాగలదు.

ప్రకటన

శా॥ గజవెల్లి, మౌ॥ యావాపురం నివాసులు నగబోతు లక్ష్మీనారాయణ వ. భార్య నాగమ్మల కుమార్తెయగు మాణెమ్మను నాకు యిచ్చి 7 సం॥ క్రింద వివాహముచేసిరి. సుమారు సంవత్సరమున్నర క్రింద నేను లేని సమయముచూచి దొంగతనముగా నా భార్యకు దుర్బోధలుచేసి తల్లి నాగమ్మ, అమ్మమ్మ రుక్కమ్మ, నాగభూషణం, వకాయితి నారాయణ, సరోజినమ్మ వచ్చి తీసుకపోయిరి. నేను మళ్ళీ నా భార్యను కాపురమునకు తోలించుమని తిరిగితిని. కాని వారు పంపించుటలేదు. నానా బాధలు పెట్టుచున్నారు. వాండ్లు బాకీయున్న రూ॥ 850 ఉప్పల శంకరయ్యకు యిచ్చి బంగారు జత వారికే ఇప్పించినాను అట్టి దానిపైన ఘరియు తల్లి నాగమ్మ, అమ్మమ్మ రుక్కమ్మ, వకనాగభూషణం నావద్ద 650 రూపాయలు నగదు తీసికొని సదరు నా భార్యను నాకు వివాహంచేసియుండిరి. ఒకవేళ నా భార్యను నా వద్దికి తోలించనిఎడల నెలరోజుల తర్వాత మీకు మాకు ఏలాటి సంబంధము ఉండదు. కావున నాకు రావలసిన రూపాయలకు జాబితా దావా చేయగలను. నా భార్యను నావద్దికి తోలించిన వేరే శతృత్వము ఉండదు. నా రూపాయలు నేను అడుగజాలను. కావున సమస్తజనులకు తెల్యచేయునదేమనగా సదరు నా భార్య మాణెమ్మను యెవరును పునర్వివాహం చేసికొనగూడదు. చేసికొనినయెడల నా కగు నష్టం వారినుండి బాజాబితా రాబట్టుకొనబడును. నా కగు నష్టమునకు వారే బాధ్యులగుదురు కావున హెచ్చరిస్తున్నాను దయచేసి నా సంసార విషయంలో చిట్టూరిలక్ష్మయ్య గుప్త, రాంరెడ్డి, రంగారెడ్డిగారలు జోక్యం వహించవలదని ప్రార్థిస్తున్నాను.

ఇట్లు
సోమిశెట్టి
వెంకటరాజయ్య,
వల్లు భూమయ్య,
సా॥ మానేపల్లి, తా॥ మెదక్

విళంబి సం॥మార్గశిరం శు॥ పూర్ణిమ
ఉ॥ 9-24 అర్థ రా॥ 3-7
ఉ వ. 10-45 మొ॥ 12-26 వరకు
(శాలివాహన శకము: 5-10-1880)
1958 డిసెంబరు 26 శుక్రవారము.

జానము

"బుద్ధిలో విద్వత్తు, పాండిత్యము, ప్రకృతి పరిశీలన, విశ్లేషణాత్మకమైన జ్ఞాన విజ్ఞానములు మొదలైనవి సమావేశమగుచుండును. యీ జ్ఞానము లన్నియు మానవునకు లాభదాయకములే కాక యీ జ్ఞాన క్రియల వలన వికాసమేర్పడును."

--- వినోబా.

గోలకొండ పత్రిక

ఫోన్. నెం. 3280

1958 డిసెంబర్ 26
శుక్రవారము

వ్యావహారిక భాష

ఈమధ్య జరిగిన రెండు మూడు సారస్వత సభలలో వ్యావహారిక భాషలో రచించిన గ్రంథాలను విశ్వవిద్యాలయాలు ఆమోదించవలసిన ఆవశ్యకత ఉద్ఘాటించబడినది. ఈ ఉద్ఘాటన సుమారు యేబది సంవత్సరాల నుండి చేయబడుచున్నది. ఈ శతాబ్దాదిలో వ్యావహారిక భాషకు తీవ్రమైన ప్రతిఘటన యుండెను. ఆ ప్రతిఘటనకు నాయకత్వము వహించినవారు ఆనాడు తమ పలుకుబడిని వినియోగించి, వ్యావహారిక భాషకు విశ్వవిద్యాలయాల పాఠ్యగ్రంథాలలో ప్రవేశము నిషేధింపజేసినారు. నాటికిని, నేటికిని పరిస్థితులు చాల మారినవి. ఈ యేబది సంవత్సరాలలో వ్యావహారిక భాష బాగుగా వ్యాప్తి చెందినది. ఈనాడు దేశములో వ్యావహారిక భాషకు ప్రతిఘటనయే లేదని చెప్పినప్పటికిని అతిశయోక్తి కాజాలదు. సర్వజనులు వ్యావహారిక భాషను ఆమోదించుచున్న నిదర్శనాలు కనుపించుచున్నవి.

వ్యావహారిక భాషలో గ్రంథ రచన సాగించవలెనను ఉద్యమము ఇంత కాలమునుండి సాగుచు, వ్యాప్తినొందుచున్నప్పటికిని, ఇప్పటివరకు వ్యావహారిక భాషకు ఒక ప్రామాణికమైన వ్యాకరణము రాలేదు. స్వర్గీయ శ్రీ చెళ్ళపిళ్ళ వేంకటశాస్త్రిగారు తెలిపినట్లు ఆ సలు తెలుగునకున్న వ్యాకరణ దీపమే చాల చిన్నది. ఈ పరిస్థితులలో యీ శతాబ్దమున వచ్చిన వాఙ్మయమునుకూడ దృష్టిలోనుంచుకొని ఆంధ్రభాషకు ఒక ప్రామాణికమైన వ్యాకరణము తగిన వారిచేత వ్రాయించవలసిన అవసరము కలదు. ఈ మార్గమున కొన్ని ప్రయత్నాలు జరిగినవి; ఈ ప్రయత్నాలు సర్వవిధాల ప్రశంసనీయములై యున్నవి. ఈ ప్రయత్నాలకు సమగ్రత కలిగి, ప్రామాణికత్వము యేర్పడవలసియున్నది.

వ్యావహారిక భాషలో వ్రాసిన గ్రంథాలను పాఠ్య గ్రంథాలుగాఅంగీకరించజాలమని పెట్టుకొనిన నియమము సరియైనది కాదు. అందుచేత ఇప్పుడు యీ విషయమై విశ్వవిద్యాలయాలు పునరాలోచించవలసిన ఆవశ్యకత కలదు. మన విశ్వవిద్యాలయాల పక్షముననే సమగ్రమైనట్టి, ప్రామాణికమైనట్టి వ్యావహారిక భాషను దృష్టిలోనుంచుకొనినట్టి ఆంధ్ర భాషా వ్యాకరణమును రచించు ప్రయత్నము ప్రారంభమై, సాధ్యమైనంత త్వరగా ఫలించవలసియున్నది.

ఈమధ్య ఒకానొక సభలో మాట్లాడిన తిరుపతి విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు యీ విషయమయి ప్రస్తావించుచు, ఆధునిక కాలానుగుణ్యమయిన గ్రంథ రచన జరుగవలసియున్నదనియు, ప్రస్తుతము అటువంటి గ్రంథజాలము మన భాషలో చాల తక్కువగా నున్నదనియు, ఆధునిక విజ్ఞానమును బోధించు ప్రామాణికమయిన గ్రంథాలు తెలుగు భాషలో సమర్థులైన వారు రచించినచో, విశ్వవిద్యాలయాలు వానిని తగిన రీతిగా ఆదరించుట జరుగగలదనియు తెలిపియున్నారు. తిరుపతి విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు తెలిపిన అభిప్రాయాలు మిక్కిలి సమంజసమైయున్నవి. వాడుక భాషనుగూర్చి వాదోపవాదాల వలన ప్రయోజనము లేదు. మన దేశములో వివిధ విజ్ఞాన శాఖలయందు కూలంకషమైన పాండిత్యము గడించిన వారు చాల మంది కలరు. వీరు తమ మాతృభాషలో తమ అభిమాన విషయమునకు సంబంధించిన ఉత్తమ గ్రంథజాలమును వాడుకభాషలో వ్రాసినచో, వానిని విశ్వవిద్యాలయాలు గమనించకపోవుట సాధ్యము కాజాలదు. అందుచేత ఆధునిక అవసరాలకు అనుగుణమైన వాఙ్మయ నిర్మాణమునుగూర్చి ప్రత్యేక శ్రద్ధ వహించవలసిన ఆవశ్యకత మన భాషలో అత్యంతముగా కలదు.

—...

అస్సాం - తూర్పు పాకిస్తాన్ సరిహద్దులో కాల్పుల విరమణ

పరిస్థితులలో ప్రశాంతత

కరీమ్‌గంజ్, డిసెం 25

నిన్న ఉదయం ఆరుగంటలకు ఖాసి జైంతియా కొండలు మరియు సిల్హట్ సరిహద్దులో కాల్పుల విరమణ ఒప్పందం అమలులోనికి రావడముతో అస్సాం తూర్పుపాకిస్తాన్ సరిహద్దులో సాధారణ పరిస్థితులు నెలకొన్నవి.

కాచార్ (అస్సాం) సిల్‌హట్ [తూర్పు పాకిస్తాన్] డిప్యూటీ కమిషనర్లు ఈ కాల్పుల విరమణకు అంగీకరించడంతో ఇక్కడికన్నా ఆ ప్రాంతములో మొన్న ఉదయమునుండే పరిస్థితులు సాధారణరూపం దాల్చినవి.

ఖాసి జైంతియాకొండల యొక్క భోలాబెటా ప్రాంతంనుండి అందిన తాజా సమాచారాన్ని బట్టి ఈ ప్రాంతంలోను పశ్చిమాన అదవికరీమ్‌గంజ్ ప్రాంతాలలోను కాల్పుల విరమణ ఒప్పందం అమలులోనికి వచ్చిన తరువాత ఎట్టికాల్పులుజరుగలేదు. ఇప్పటివరకు జరిగిన కాల్పులందు భారత సరిహద్దు రక్షణ దళ సభ్యులు ఇద్దరు మరణించారు.

.....

మరణకేసులో నిర్దోషులుగా తీర్పు

హైదరాబాద్, డిసెం 25

దబీర్‌పూరా టి-బి- క్లినిక్ మెడికల్ ఆఫీసర్ డాక్టరు శ్రీకృష్ణ అతని సోదరులు జి- గౌరీశంకర్, జి-వినయకుమార్, జి- శ్యామసుందర్‌ల నిర్దోషులుగా ఆంధ్రప్రదేశ్ హైకోర్టు జడ్జి మునికన్నయ్య తీర్పు ఇచ్చారు. ఒక కొట్లాటలో వీరి చిన్నాయన జి- వెంకటస్వామి మరణం సంభవించడంవల్ల వీరికి తలామూడు నెలల కఠిన శిక్షరు- 300 చొప్పున జరిమానా విధించబడి ఉండెను.

నిందితులవైపున అబుల్ ఖైర్ సిద్ధిఖి వాదించారు.

వస్తు వినిమయదార్ల ప్రయోజనాలు

అమెరికాలో గల రక్షణలు

(గోలకొండ పత్రికకు ప్రత్యేకం)

అమెరికన్ గృహిణి కిరాణాకొట్టుకు వెళ్ళి ఒక డజను కోడిగుడ్లు కొంటుందనుకోండి. ఆ గుడ్లపైన పైఅలవారీగా ధరలువేసి ఉంటవి. వాటిపైన వాణ్యంకూడా తెలుపబడి ఉంటుంది. అందువల్ల కొనుపెట్టిన ఖర్చుకు తగినసరుకు ముట్టుతున్నదా లేదా అనేవిషయం ఆవిడకు బాగా తెలుసు. ఏవస్తువు కొనాలన్నా ఇదే పద్ధతి.

అక్కడి వస్తుత్పత్తిదారులు, వ్యాపారస్తులు నమ్మకమైనవాళ్ళు; పేరుగలవాళ్ళు బాళ్ళను బట్టేవాళ్లు తయారుచేసే అమ్మకంచేసే ఆహార పదార్థాల నాణ్యం, పరిశుద్ధత ఉంటుంది. అయితే అక్కడా కొందరుదగా వ్యాపారులు లేకపోలేదు. ఫెడరల్, రాష్ట్ర ప్రభుత్వాలు వీళ్ళపై నిగా ఉంచి, వీళ్ళనుంచి వినియోగదారులకు రక్షణ కల్పిస్తుంటవి- ఆహారపదార్థాలలో కల్తీచేసేవారికి, ఇందుకు సంబంధించిన చట్టాలను ఉల్లంఘించేవారికి పెద్దపెద్ద జరిమానాలు, జైలుశిక్షలు విధిస్తారు.

ప్రపంచంలో అనేక దేశాలలో వలెనే అమెరికాలోకూడా ఆర్థిక వ్యవస్థ వినియోగదారుని ప్రయోజనానికే పనిచేస్తుంది స్వేచ్ఛాపెట్టుబడిదారి విధానం క్రింద, వినియోగదారుని డాలరు కొరకు వ్యాపారస్తులు పోటాపోటీలతో పనిచేస్తారు. వినియోగదారుల శ్రేయస్సుకు, సామాన్య పౌరుల శ్రేయస్సుకు వాణిజ్య నిబంధనలు సమంజసంగానూ, నిష్పాక్షికంగానూ ఉంటవి- తత్ఫలితంగా వ్యాపారస్థులు వినియోగదారులూ, అవినీతి చర్యలను అరికట్టటానికి సకల ప్రజల పట్ల సమతావిధానం అనుసరించబడుతుందనే హామీ ఏర్పడటానికి ఏదోవిధమైన ప్రభుత్వ పర్యవేక్షణ ఉండాలని కోరుకుంటారు.

అమెరికా స్వాతంత్ర్య సిద్ధి అనంతరం ఎనిమిది సంవత్సరాలకు 1784వ సంవత్సరంలో మేసచుసెట్సు రాష్ట్రం ప్రప్రథమంగా పరిశుద్ధ ఆహారవస్తువుల చట్టాన్నిచేసి దేశానికి మార్గదర్శకమైంది. 1900 సంవత్సరం నాటికి ఇంకా పలు రాష్ట్రాలు అటువంటి శాసనాలు చేసినవి. 1906వ సంవత్సరంలో అమెరికా, కాంగ్రెసు అన్ని రాష్ట్రాలకు వర్తించే ఒకేచట్టం చేసింది. ఆహార పదార్థాలను శుద్ధి చేయటం కుటుంబ స్థాయినుంచి పెద్దస్థాయికి పోవటంతో దేశం మొత్తానికి ఒకేశాసనం ఉండవలసిన అవసరం ఇనుమడించింది.

1889లో డాక్టరు హార్వేవిలీ అమెరికా వ్యవసాయశాఖకు చీఫ్ కెమిస్టు అయినారు. ఆహార పదార్థాల నిల్వకు ప్రమాదకరమైన పదార్థాలను వాడటంపట్ల ఆందోళన చెందిన డాక్టరు విలీ వరుసగా అనేక సాహసోపేతమైన ప్రయోగాలు చేయటం ప్రారంభించారు. ఇందుకు సంబంధించిన దేశానికంతకూ ఒకేచట్టం ఉండవలసిన అవశ్యకతను ఆయన నిరూపించారు.

ఆయన ప్రయోగాలు విస్తృతంగా ప్రజలను ఆకర్షించినవి. ఆహారానికి సంబంధించి ఒక జాతీయశాసనం కావాలని ప్రజాభిప్రాయాన్ని ఆ ప్రయోగాలు బాగా ప్రేరేపించినవి 1906లో యూప్టన్ సిన్‌క్లెయిర్ అనే ఆయన "ది జంగిల్" అనే ఒకనవల వ్రాశాడు. అందులో ఆయన మిక్కాగో మాంస విక్రయశాలలలో మాంసం ఎంత అపరిశుభ్రంగా అమ్ముతున్నదీ తత్ఫలితంగా ఆవేశకావేశాలు ఎట్లా పెరిగిందీ చిత్రించాడు.

అప్పట్లో చెట్టుక్రింద వైద్యులు నాటు డాక్టర్లు బయలుదేరి ఇష్టంవచ్చినట్లు మందులిస్తూ మనుషుల ప్రాణాలు తీస్తున్నారు. వైద్యానికి మందులకు కూడా ఒక చట్టం చేయాలనే ఆందోళన అప్పుడే బయలుదేరి పుంజుకుంటున్నది.

అమెరికా కాంగ్రెసు 1906 లో తొలి ఫుడ్ అండ్ డ్రగ్ యాక్టు. మీట్ ఇన్‌స్పెక్షన్ యాక్టుచేసింది- "ప్యూర్ ఫుడ్ అండ్ డ్రగ్ లా" అని ప్రసిద్ధిచెందిన ఈ శాసనాన్ని వ్యవసాయశాఖ అమలుజరుపుతుంది- వ్యవసాయశాఖ దేశవ్యాప్తంగా లేబొరేటరీలు స్థాపించింది- ఆహార పదార్థాలు, ఔషధాలపై పరీక్షలు చేయటానికి ఇన్‌స్పెక్టరు, శాస్త్రజ్ఞులను నియమించింది-

ఈ శాసనం ప్రకారం ఆహార పదార్థాల మందుల పొట్లాలమీద, అవి ఏమిటో, ఏరకమో, వాటి ప్రమాణమెంతో తెలిపే చీట్లను అంటించాలి. ఈ చీట్లపై వాటిని తయారుచేసిన కంపెనీపేరు- ప్యాక్‌చేసిన వానిపేరు పంపిణీదారు పేరు ఉంటుంది- ఉదాహరణకు ఆలివ్ నూనెలో మరే యితర విధాలైన నూనెలకల్తీ ఉండరాదు- వల్లమిరియాలు కల్తీలేకుండా ఉండాలి- పొట్లాలతూకం కచ్చితంగా ఉండాలి- శాసనోల్లంఘనం చేసినవారిపైనా, వినియోగదారులు ఫిర్యాదులుచేసిన వారిమీదా వ్యవసాయశాఖ తగు చర్యలు తీసుకుంటుంది. ఈ అంశంపై బహిరంగ విచారణలు జరుగుతుంటవి-ఈవిచారణలలో వినియోగదారులు, ఆహార పదార్థాలు తయారుచేసే ప్రొసెసర్లు తమ సలహాలను అందజేస్తుంటారు- ఈ సలహాలను ఆహార నిపుణుల నిర్ణయాలతో జతచేసి ఆయా ఆహార పదార్థాలకు కొత్త కొత్త ప్రమాణాలు నిర్ణయించే నిమిత్తం జాగ్రత్తగా పరిశీలిస్తారు-

వినియోగదారుల ప్రయోజనాలను పరిరక్షించటంలో ప్రముఖభూమిక నిర్వహిస్తున్న ఒక సంస్థ ఫెడరల్ ట్రేడ్ కమిషన్- ఇది వ్యాపార పద్ధతులను నిర్ణయిస్తుంది- స్వార్థపూరితమైనపద్ధతులతో జరిగే అసమంజసమైన పోటీని ఈ సంస్థ నివారిస్తుంది. ఇటువంటి అవాంఛనీయమైన పోటీని నిరాఘాటంగా సాగనిస్తే వినియోగదారుల న్యాయమయినహక్కులకుభంగం కలుగుతుంది.

ఇది మామూలు ఆర్థిక జీవనాన్ని ఆటంకపరుస్తుంది. వ్యాపారులు ప్రజలతో వ్యవహరించవలసిన రీతులను గురించి ఇందుకు సంబంధించిన ప్రయోజనాలే పనిచేస్తుంది స్వేచ్ఛాపెట్టుబడిదారి విధానం క్రింద, వినియోగదారుని డాలరు కొరకు వ్యాపారస్తులు పోటాపోటీలతో పనిచేస్తారు. వినియోగదారుల శ్రేయస్సుకు, సామాన్య పౌరుల శ్రేయస్సుకు వాణిజ్య నిబంధనలు సమంజసంగానూ, నిష్పాక్షికంగానూ ఉంటవి- తత్ఫలితంగా వ్యాపారస్థులు వినియోగదారులూ, అవినీతి చర్యలను అరికట్టటానికి సకల ప్రజల పట్ల సమతావిధానం అనుసరించబడుతుందనే హామీ ఏర్పడటానికి ఏదోవిధమైన ప్రభుత్వ పర్యవేక్షణ ఉండాలని కోరుకుంటారు.

అమెరికా స్వాతంత్ర్య సిద్ధి అనంతరం ఎనిమిది సంవత్సరాలకు 1784వ సంవత్సరంలో మేసచుసెట్సు రాష్ట్రం ప్రప్రథమంగా పరిశుద్ధ ఆహారవస్తువుల చట్టాన్నిచేసి దేశానికి మార్గదర్శకమైంది. 1900 సంవత్సరం నాటికి ఇంకా పలు రాష్ట్రాలు అటువంటి శాసనాలు చేసినవి. 1906వ సంవత్సరంలో అమెరికా, కాంగ్రెసు అన్ని రాష్ట్రాలకు వర్తించే ఒకేచట్టం చేసింది. ఆహార పదార్థాలను శుద్ధి చేయటం కుటుంబ స్థాయినుంచి పెద్దస్థాయికి పోవటంతో దేశం మొత్తానికి ఒకేశాసనం ఉండవలసిన అవసరం ఇనుమడించింది.

1889లో డాక్టరు హార్వేవిలీ అమెరికా వ్యవసాయశాఖకు చీఫ్ కెమిస్టు అయినారు. ఆహార పదార్థాల నిల్వకు ప్రమాదకరమైన పదార్థాలను వాడటంపట్ల ఆందోళన చెందిన డాక్టరు విలీ వరుసగా అనేక సాహసోపేతమైన ప్రయోగాలు చేయటం ప్రారంభించారు. ఇందుకు సంబంధించిన దేశానికంతకూ ఒకేచట్టం ఉండవలసిన అవశ్యకతను ఆయన నిరూపించారు.

ఆయన ప్రయోగాలు విస్తృతంగా ప్రజలను ఆకర్షించినవి. ఆహారానికి సంబంధించి ఒక జాతీయశాసనం కావాలని ప్రజాభిప్రాయాన్ని ఆ ప్రయోగాలు బాగా ప్రేరేపించినవి 1906లో యూప్టన్ సిన్‌క్లెయిర్ అనే ఆయన "ది జంగిల్" అనే ఒకనవల వ్రాశాడు. అందులో ఆయన మిక్కాగో మాంస విక్రయశాలలలో మాంసం ఎంత అపరిశుభ్రంగా అమ్ముతున్నదీ తత్ఫలితంగా ఆవేశకావేశాలు ఎట్లా పెరిగిందీ చిత్రించాడు.

అప్పట్లో చెట్టుక్రింద వైద్యులు నాటు డాక్టర్లు బయలుదేరి ఇష్టంవచ్చినట్లు మందులిస్తూ మనుషుల ప్రాణాలు తీస్తున్నారు. వైద్యానికి మందులకు కూడా ఒక చట్టం చేయాలనే ఆందోళన అప్పుడే బయలుదేరి పుంజుకుంటున్నది.

అమెరికా కాంగ్రెసు 1906 లో తొలి ఫుడ్ అండ్ డ్రగ్ యాక్టు. మీట్ ఇన్‌స్పెక్షన్ యాక్టుచేసింది- "ప్యూర్ ఫుడ్ అండ్ డ్రగ్ లా" అని ప్రసిద్ధిచెందిన ఈ శాసనాన్ని వ్యవసాయశాఖ అమలుజరుపుతుంది- వ్యవసాయశాఖ దేశవ్యాప్తంగా లేబొరేటరీలు స్థాపించింది- ఆహార పదార్థాలు, ఔషధాలపై పరీక్షలు చేయటానికి ఇన్‌స్పెక్టను, శాస్త్రజ్ఞులను నియమించింది-

ఈ శాసనం ప్రకారం ఆహార పదార్థాల మందుల పొట్లాలమీద, అవి ఏమిటో, ఏరకమో, వాటి ప్రమాణమెంతో తెలిపే చీట్లను అంటించాలి. ఈ చీట్లపై వాటిని తయారుచేసిన కంపెనీపేరు- ప్యాక్‌చేసిన వానిపేరు పంపిణీదారు పేరు ఉంటుంది- ఉదాహరణకు ఆలివ్ నూనెలో మరే యితర విధాలైన నూనెలకల్తీ ఉండరాదు- వల్లమిరియాలు కల్తీలేకుండా ఉండాలి- పొట్లాలతూకం కచ్చితంగా

దేశభక్తి పేరుతో చరిత్రలోకి అత్యుక్తులు చేర్చరాదు

21వ చరిత్ర కాంగ్రెసులో డా॥ బూర్గుల విజ్ఞప్తి; డా॥ మత్తాయ్, డా॥ దత్తా హెచ్చరికకూడా

త్రివేండ్రమ్, డిసెంబర్ 25

ఏవిధమైన పాక్షికదృష్టికీ లోనుకాకుండా, దేశభక్తి పేరుతో జాతీయ విజయాలను అత్యుక్తి పాలు కానీయకుండా సరయిన భారతదేశ చరిత్రను తిరిగి వ్రాయవలసిన బాధ్యత చరిత్ర పరిశోధకులపై నున్నదని కేరళ గవర్నర్ డా॥ బూర్గుల రామకృష్ణరావు ఉద్ఘాటించారు.

నేడిక్కడ 21 వ చరిత్ర కాంగ్రెస్ సమావేశానికి గవర్నర్ డా॥ బూర్గుల రామకృష్ణరావు ప్రారంభోత్సవము జరిపారు.

వివిధ జీవిత రంగాలను స్పృశిస్తూ సకలఉద్యమాలూ సాంస్కృతిక ప్రగతి స్పష్టపరిచే నిష్పాక్షిక సమగ్ర సత్యచరిత్రమనదేశానికిఇంకాతయారు కాలేదనీ యీ రకమైన భారతదేశ చరిత్రను రచించే బాధ్యత సహజంగా హిస్టరీ కాంగ్రెసుపై ఉంటుందనీ శ్రీ బూర్గుల అన్నారు.

విశ్వవిద్యాలయాలు, వివిధ రాష్ట్రాలు, కేంద్ర ప్రభుత్వం, సాంస్కృతిక సంస్థలకు ప్రాతినిధ్యం వహిస్తూ 250 మంది డెలిగేట్లు యీ మహాసభకు హాజరయ్యారు. సిలోన్ రాయల్ ఏషియాటిక్ సొసైటీ ప్రతినిధులు ముగ్గురు కూడా హాజరవుతున్నారు.

ఉపరాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్, బ్రిటిష్ చారిత్రక పరిశోధకుడు అర్నాల్డు టి. తయన్బీ, లండన్‌లోని స్కూల్ ఆఫ్ ఓరియంటల్ అండ్ ఆఫ్రికన్ స్టడీస్ డైరెక్టర్ డా॥ సి. హెచ్. ఫిలిప్స్ మున్నగువారు సందేశాలు పంపారు.

డా. మత్తాయ్ సూచన

21వ చరిత్ర కాంగ్రెసులో ముందుగా తయారుచేసి కేరళ విశ్వవిద్యాలయఉపాధ్యక్షుడు డా॥ జాన్ మత్తాయ్ పంపిన ప్రసంగంలో తాను వివరించి వ్యాఖ్యానించే వివిధాంశాల నిజమైన రికార్డుగా చరిత్ర తయారయ్యేట్లు యీ హిస్టరీ కాంగ్రెసు శ్రద్ధవహించాలని సూచించారు. మనం సాధించిన జాతీయస్వాతంత్ర్యంవల్ల చారిత్రక పరిశోధనా రంగంలో కుతూహలం అభివృద్ధి చెందిందనీ అయినా చరిత్ర పరిశోధకులు జాగ్రత్త వహించవలసి ఉన్న అంశాల్లో యీజాతీయతాభావం ఒకటి అనీ శ్రీ మత్తాయ్ హెచ్చరించారు జాతీయతా భావం అధికమై గతంలోని మంచినిమాత్రం గొప్పచేసి వ్రాస్తూ లోటుపాటులన్నీ కప్పిపుచ్చడం ప్రారంభిస్తే అది చరిత్ర రచనా విధానంపై అనారోగ్యకర వాతావరణాన్ని ప్రతిఫలింప జేస్తుందనీ ఆయన అన్నారు.

డా॥ మత్తాయ్ తన ప్రసంగాన్ని చదవడానికి హాజరుకాలేదు ఆయన ప్రసంగాన్ని మరొకరు చదివారు ఇదే 21వ హిస్టరీ కాంగ్రెసు స్వాగతోపన్యాసం రాజకీయ శాస్త్రాధ్యక్షవానికి చరిత్రను పునాదిగా పేర్కొంటూ ఒక బ్రిటిష్ చారిత్రక నిపుణుడు వ్రాసిన ఒక లేఖను డా॥ మత్తాయ్ తన స్వాగతోపన్యాసంలో ఉదాహరించారు. రాజకీయ శాస్త్రంలేని చరిత్ర ఫలహీనమనీ, అలాగే చరిత్రలేని రాజకీయశాస్త్రం మూలహీనమనీ డా॥ మత్తాయ్ ప్రస్తావించారు. రాజకీయ చైతన్యంతోకూడిన సమాజంలో రాజకీయప్రాబల్యంతోకూడిన చారిత్రకాంశాల పరిశోధనపట్ల కుతూహలంఉండేమాట నిజమేగాని ఆయాప్రభుత్వాలు సాధించిన విజయాలకన్న రాజకీయాలకు ఘనప్రాధాన్యం లేనినాటి ప్రజాజీవన వ్యవహారాలెట్టివో తెలుసుకోవలసిన అవశ్యకతను కూడా మనం గుర్తించాలని డా॥ మత్తాయ్ హెచ్చరించారు. మనపూర్వీకులు సాంఘికార్థిక జీవిత విధానాలెలా ఉండేవో మనకు ఏమీ తెలియదు. చరిత్ర రచనలో యీ విషయంబాగా పరిశోధించాల్సి ఉంది- దీనివల్ల మన సాంఘికార్థిక ప్రగతికి కొంతమార్గదర్శకత్వం లభించవచ్చు అని ఆయన సూచించారు-

అధ్యక్షుని ప్రసంగం

ఇదే అభిప్రాయాన్ని 21వ హిస్టరీ కాంగ్రెసుకు అధ్యక్షత వహించిన పాట్నా కళాశాల ప్రిన్సిపాల్ డా॥ కాళీకింకరదత్తా వెల్లడించారు—స్థానిక చరిత్రలు స్థలవిశేషాలను పరిశోధించాలనీ యీ సందర్భంలో ప్రాంతీయాభిమానాలు సంకుచిత తత్వాలకూడూకముగా ఉండాలనీ ఆయన హెచ్చరిస్తూ చేశారు- సత్యాన్ని చాటిపెట్టినా, అనవసరపు అంశాల్ని ఏదో భావం లోన పెట్టుకొని గొప్పగా చిత్రించినాచరిత్ర రచనకు వ్యాయంచేసినట్లు కాదని ఆయన అన్నారు.

స్వాతంత్ర్యంవల్ల పెద్దబాధ్యతపడ్డింది, అంతేకాదు అది గొప్ప ఆకర్షణ శక్తికూడా. అభిప్రాయ స్వాతంత్ర్యం అనుభవించడం చాల బాధ్యతతో కూడినపని అని శ్రీ దత్తా అన్నారు. తప్పుదారులు పట్టిపోకుండా చరిత్ర పరిశోధకులు భారతదేశ చరిత్రనే కాక ఇతర దేశాల చరిత్రలు కూడా అధ్యయనం చేయడం నిర్బంధం చేయాలని ఆయన పేర్కొన్నారు.

గతంలోని జయాపజయాల విశేషాలను క్షుణ్ణంగా అవగతం చేసుకొని మనస్సును క్రమశిక్షణ యుతంగా అభివృద్ధికి అభిముఖం చేయడమే చరిత్రాధ్యయనంలోగల విశేషం అని కూడా డా॥ దత్తా అన్నారు.

అభివృద్ధి లోప దేశాలకై సమితి ప్రత్యేక నిధి

1959 జనవరి నుండి నిర్వహణ ప్రారంభం

న్యూయార్క్, డిసెం 25

సంయుక్త రాజ్యసమితి తీర్మానాన్ని అనుసరించి ఏర్పాటు చేయబడిన 100 మిలియన్ డాలర్ల ప్రత్యేక నిధి 1959 జనవరి నుండి పనిచేయప్రారంభించగలదు.

ఈ నిధి అభివృద్ధి లోప రాజ్యాల సాంఘిక ఆర్థిక సాంకేతిక అభివృద్ధికై వినియోగింపబడగలదు.

జనవరి 9వ తేదీన ఈ ప్రత్యేకనిధి మేనేజింగ్ డైరెక్టర్‌గా పాల్ జి. హాఫ్‌మన్ అధికారాన్ని స్వీకరిస్తారు.

కర్నూలు-హైదరాబాద్ రోడ్ రవాణా సౌకర్యం

గవర్నర్ చే తుంగభద్రపై వంతెన నిర్మాణ పరిశీలన

కర్నూలు, డిసెం 25

శాంతి-కన్యాకుమారి జాతీయ రహదారిపై తుంగభద్ర మీదుగా 24 లక్షల ఖర్చుతో నిర్మించబడుతున్న వంతెనను నిన్న రాత్రి గవర్నర్ శ్రీ భీమసేన్ సచార్ పరిశీలించారు-

గవర్నర్ శ్రీ భీమసేన్ సచార్ కర్నూలు- కడప జిల్లాల పర్యటనపై నిన్న కర్నూలు వచ్చారు-

జాతీయ రహదార్లపై నిర్మిస్తున్న రెండు ప్రధాన వారధులలో తుంగభద్రపై వంతెన ఒకటి- మరొకటి కర్నూలుకు 85 మైళ్ళ దూరాన కృష్ణా నదిపై నిర్మింపబడుతున్నది- కేంద్ర పర్యటక మంత్రి కృష్ణమాచారి యీ వంతెన నిర్మాణానికి మంజూరీ ఇచ్చింది కూడా—

ఈ రెండు వంతెనల నిర్మాణం పూర్తి అయితే కర్నూలు-హైదరాబాద్‌ల మధ్య రోడ్డు ప్రయాణాలకు మంచి మార్గం సిద్ధం కాగలదు-

నిన్న గవర్నర్ కర్నూలులో ఒక దేవలయాన్ని ముస్లిం ప్రవక్త సమాధిని కూడా సందర్శించారు-

ఆయన స్థానిక పత్రికా విలేకరులతో కూడా మాట్లాడారు-

నల్లజెండాల ప్రదర్శనకు నిర్ణయం

పశ్చిమ ప్రాంతీయ మండలి సమావేశం ముందు

బొంబాయి, డిసెం 25

బొంబాయి – మైసూర్ రాష్ట్రాల పరిహద్దు వివాదాల చర్చించుటకు పశ్చిమ ప్రాంతీయ మండలి ఇక్కడ సమావేశమయినప్పుడు సంయుక్త మహారాష్ట్ర సమితి బొంబాయి సెక్రెటేరియట్ ముందు నల్లజెండాల ప్రదర్శనను జరుపగలదు.

.....

కార్మికమంత్రి శ్రీ డి. సంజీవయ్య డిసెంబరు30వ తేదీన కారులో విజయవాడవెళ్ళి అక్కడనుండి తెనాలి, మచిలీపట్నం పర్యటించిన పిమ్మట నాగార్జునసాగర్ డాం మీదుగా హైదరాబాదుకు జనవరి 2న వస్తారు.

గ్రామస్థాయిలో కనీస ధరలు

ప్రభుత్వం నిర్ణయించడం అవసరమని కేంద్ర కిసాన్ కౌన్సిల్ సూచన

న్యూఢిల్లీ డిసెంబర్ 25

ఆహార ధాన్యాల టోకు వ్యాపారాన్ని ప్రభుత్వం నిర్వహించాలన్న ప్రతిపాదనను కేంద్ర కిసాన్ కౌన్సిల్ ఆహ్వానిస్తూ టోకు వ్యాపారాన్నికై డీలర్లకు లైసెన్సులివ్వడం కంటోలు ధరలకు ధాన్యాన్నికొనడంమాత్రమేప్రభుత్వంవ్యాపార నిర్వహ

రానున్న శతాబ్దంలో మానవుడు

శారీరకలక్షణాలలో కలుగబోవు మార్పులు

మాస్కో, డిసెం 25

మానవ జీవితం, మానవపరిణామం మాని ఆహారం—వీటికి సంబంధించిన శాస్త్ర విజ్ఞానం అభివృద్ధి అవుతూంది. మారేళ్ళ తరువాత మానవుడెలా వుంటాడు? అని ప్రముఖ శాస్త్రజ్ఞుడు బ్రొఫెసర్ యూరిప్రొలోవ్‌ను టాస్ విలేఖరి ప్రశ్నించగా ఈరీతిగువివరించారు-

మనం 2058వ సంవత్సరంలో జీవిస్తున్నామనుకోండి. దేశంలో శారీరక మానసిక శ్రమలమధ్య వ్యత్యాసము పూర్తిగా తొలగిపోయింది. మానవుని శారీరక మానసిక పరిణామంమామూలుగా సక్రమంగా జరగడానికి అవసరమైన పరిస్థితులన్నీ ఉన్నాయి. ప్రజలు జాతీయార్థిక రంగాలన్నిటిలో నూ అణుశక్తిని విని యోగిస్తున్నప్పటికీ, ప్రకృతిశక్తులను లొంగదీసు కున్న ప్పటికీ వారు బలహీనం కాలేదు; సరిగదా మారేళ్ళక్రితంకంటె వారెంతో దృఢంగా ఉన్నారు. వారెప్పుడూ ఉల్లాసంగా హాయిగా ఉన్నారు. ఐతే వారు గతంలోకంటె తక్కువగాతిండి తింటున్నారు.

21 వ శతాబ్దపు జీవ రసాయనిక శాస్త్రజ్ఞులు కార్బోహైడ్రేట్స్, ప్రోటీన్సు— వీటిని కృత్రిమంగా తయారు చేయగలుగుతున్నారు, తత్ఫలితముగా కొత్తరకాల ఆహారపదార్థాలు పుష్టిం పబడినాయి. ఇవిమాంసం, రొట్టెమొదలయిన పదార్థాలవలెనే పుష్టిగల ఆహారము, వాటిలాగనే రుచిగా కూడా ఉంటాయి, కానిపరిమాణంలోచిన్నవి శరీరంలోమన్న అవయవాలు కొత్త పనులు చేస్తున్నాయి. ఉదజని ఐసోటోపులమ బహుచిన్న మోతాదులలో తీసుకున్నట్లయితే (అంటేమంచినీళ్లకు బదులు) అవి కొత్తపద్ధతిలో పనిచేస్తవి. శరీరంలో పదార్థాలు కుళ్ళి నశించకుండా కాపాడుతాయవి.

అందువల్లనే 21 వ శతాబ్దములో మనిషి పొడవు సగటు పొడవు కంటె కాగా ఎక్కువగా ఉంటుంది. ఏ వయసులో ఉన్నా, కొందరు నూరేళ్ళకు పైబడినా వారంతా ఆరోగ్యముగా ఉంటారు. పండ్లరసంతోబాటు నిర్లీత మోతాదులలో వారు ఖారోదకాన్ని తాగుతారు.

యువకులూ, వృద్ధులూ వ్యాయామము ఆటలలో ఎక్కువగా పాల్గొంటారు. నగరాలన్నిటిలో ఉద్యానవనాలూ, స్టేడియమ్‌లు, స్విమ్మింగ్ పూల్స్, తదితర క్రీడా సౌకర్యాలుంటాయి. ఇంకొక చిత్రమేమిటంటే ఈనగరాలలో తలనెరసినవారు కాని, వృద్ధులుకాని కనబడరు. వారంతా బలంగా, ఆరోగ్యంగా ఉంటారు. వారి కళ్ళలో యవ్వనమూ, సౌఖ్యమూ తొణికిసలాడుతూ ఉంటాయి.

అయితే ఈమార్పంతాఆకస్మికంగా వచ్చినది కాదు; ఇదంతా క్రమంగా జరిగింది; వార్ధక్య కారణాల గూర్చి పరిశోధన, వాటిని తొలగించడంలో ప్రత్యేకకృషి సాగిస్తూ, ప్రభుత్వము ప్రజల ఆరోగ్యాన్ని అభివృద్ధిచేయడానికి తీసుకొన్న చర్యల ఫలితంగా అది జరిగింది.

ఇంతకంటె ఎక్కువ ఆశ్చర్యకరమైన విషయమేమిటంటే గ్రహాంతరాలు విపరీతంగా అభివృద్ధికావడంవలన జీవితంలోను, పనిలోను కొత్త మార్పులొచ్చాయి. కక్షు ఎంతోశక్తివంతమూ క్లిష్టమూ అయాయి. 20 వ శతాబ్దానికి శాస్త్రజ్ఞులు కన్ను కనిపెట్టగల ఎలక్ట్రోమేగ్నిటిక్ తరంగాల శ్రేణి విస్తృతంచేసి ఎలక్ట్రానిక్, తదితర పరికరాల సాయంతో చక్షుఇంద్రియశక్తులను పెంపొందిస్తారు.

ఎలక్ట్రానిక్ యంత్రాలసాయంతో నేత్రేంద్రియం యిప్పుడు కటికచీకటి గుండానూ, ఇన్ ఫ్రా రెడ్ కాంతి గుండానూ మాత్రమేకాకుండాబహు తక్కువ అల్ట్రావైలెట్ కాంతిగుండా కూడా చూడగలుగుతుంది. కంటితో విచిత్రాలన్నీ చూడడం జరిగింది. పదార్థంగుండా దృష్టిసారించి అవలోధాలన్నిటి గుండా ఉదాహరణకు ఎక్సు రే ఫొటోలవలె చూడడం నేర్చుకున్నాడు మనిషి.

శబ్దతరంగాల ఎలక్ట్రోమేగ్నటిక్ తగ్గింపు ఫలితంగా 21 వ శతాబ్దపు మానవుడు తాను కళ్ళతో చూడలేని దానిని చెవులతో వినగలుగుతాడు. అంటే ఉదాహరణకు గడ్డిఎలా పెరుగుతోందో, గ్లాసులో నీరు ఎలా కదులుతోందో, విరిగిన ఎముకలు ఎలా అతుక్కుంటున్నాయో తెలుసుకోగలడు.

మానవుని ఆరోగ్యానికీ, జీవితానికీ ఆధారమయిన నరాలు, నాడీకేంద్రాల పనిలోని ప్రక్రియలన్నిటినీ వినికిడి ద్వారా తెలుసుకుంటాడు.

ఘ్రాణేంద్రియశక్తి కూడా బాగా వృద్ధి చెందింది. వేలాదిరకాల వాసనలను తెలుసుకోవడమేకాకుండా కొత్త సాంకేతికవిజ్ఞానంవలన ఘ్రాణేంద్రియము సాయంతో మానవుడు ఒకవస్తువు పరిమాణాన్నీ, ఆకారాన్నీకూడా తెలుసుకోగలుగుతాడు.

వాసనల అల్ట్రాషార్టువేవ్ స్వభావాన్ని కనిపెట్టడం మూలంగా కొత్త "టెలిసెటింగ్ యూనిట్" ద్వారా వాటిని దూర ప్రాంతాలకు పంపవచ్చును. నాటకశాలల్లోనూ, యిళ్ళలోనూ, ఫ్యాక్టరీలలోనూ, లేబొరేటరీలలోనూ గాలి నిర్మలంగా పరిశుద్ధంగా ఉంటుంది; అది సువాసనతో నిండి నాడీవ్యవస్థకు మేలుచేస్తుంది.

21 వ శతాబ్దపు మానవుని గురించి యిలా ఎంతయినా చెప్పవచ్చును. ఇది అసాధారణమేమీ కాదు-

అమెరికాలో విద్యాబోధనా పద్ధతి సంతృప్తికరంగాలేదు

హిందూ కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ వి.సుబ్బారావుఅభిప్రాయం

[స్వ. వి.]

గుంటూరు, డిసెంబర్ 24

అమెరికాలో పర్యటన ముగించుకొని గుంటూరు వచ్చిన హిందూకళాశాల ప్రిన్సిపాల్ శ్రీ వల్లభ జోస్యుల సుబ్బారావు గౌరవార్థం ఇండోఅమెరికా మైత్రీ సంఘం అధ్వర్యాన ఏకాదండయ్య హాలులో మహాసభా జరిగింది. సీనియరు మార్కెటింగ్ డెవలప్ మెంటు ఆఫీసరు సర్దార్ ప్రతాప్ సింగ్ సభాధ్యక్షత వహించారు. సంఘం అధ్యక్షులు శ్రీ పి. మృత్యుంజయరావు స్వాగతవచనాలు పలికారు.

శ్రీ వి. సుబ్బారావు మాట్లాడుతూ అమెరికా చాలా భాగ్యవంతమైన దేశమనీ, వారికున్న ధనంతో ప్రపంచంలో దేన్నయినా కొనగలరు గాని మన ప్రధాని మంచితనాన్ని మాత్రం కొనలేరనీ అన్నారు. అచ్చటి వాటాకాల విషయం ముచ్చటిస్తూ, అమెరికాలో మంచి నాటకాలు లేవుగాని మంచి నటకులున్నారనీ, కాని మన భారతదేశం దానికి పూర్తిగా విరుద్ధముగా ఉన్నదనీ అన్నారు.

అచ్చటి కళాశాలలో చదువు చెప్పే విధానం తమకు సంతృప్తి గల్గించలేదనీ, అధ్యాపకులు కళాశాలలో పిల్లలకు వివరణచేయకుండా పాఠాలు ఇచ్చి మరుసటి దినం వాటిమీద చర్చ జరుగుతుంది, సిద్ధమై రండి అని అంటారనీ, ఈ రకమయిన బోధనావిధానం లోపభూయిష్టమైనదనీ, ఇందువల్ల విద్యార్థులకు అనేక ముఖ్యాంశాలు తెలియకుండా పోవచ్చుననీ అన్నారు. అచ్చటివారికి మన భారతీయ బోధనా పద్ధతులనుగూర్చి తాము తెలియజేశామని, దానికి వారు సంతృప్తిపడి, అవసరమైన మార్పులను చేయగలమని చెప్పారనీ హిందూ కాలేజిప్రిన్సిపాల్ శ్రీ వి. సుబ్బారావు అన్నారు.

అనంతరం శ్రీ వి. సుబ్రహ్మణ్యము వందన సమర్పణతో సభ ముగిసింది.

శ్రీ నంజప్పకు వీడ్కోలు

మద్రాసు ప్రాంత స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కార్యదర్శి శ్రీ కె. ఎన్. నంజప్ప లండను స్టేటు బ్యాంక్ కార్యాలయోద్యోగిగా వెళ్ళుతున్న సందర్భాన్ని పురస్కరించుకొని వారి గౌరవార్థం భారత వాణిజ్య మండలి కార్యాలయంలో ఆంధ్రా బ్యాంక్ [మచిలీపట్నం] జనరలు మేనేజరు శ్రీ ఎస్—ఎన్. శర్మ అధ్యక్షతన మహాసభ జరిగింది.

భారత వాణిజ్యమండలి అధ్యక్షుడు శ్రీ మద్ది సుదర్శనం మాట్లాడుతూ, గుంటూరు జిల్లా పొగాకు వర్తకానికి ప్రసిద్ధి చెందినదనీ, ఆ వర్తక వాణిజ్యాభివృద్ధికి శ్రీ నంజప్ప లండనులో అనేక విధాలుగా తోడ్పడగలరని తాము భావిస్తున్నామనీ అన్నారు.

అనంతరం శ్రీ నంజప్ప కృతజ్ఞత తెల్పుతూ, తాము లండనులో మూడు సంవత్సరాలు ఉంటామనీ, అప్పుడు తమకు చేతనైనవిధంగా సాయపడగలమనీ, లండన్ వెళ్ళలోయే ముందు బ్యాంక్ డైరెక్టర్లతోటి, పొగాకు మొదలైన వస్తువుల ఎగుమతివిషయం తాము మాట్లాడగలమనీ అన్నారు. తాము స్టేట్ బ్యాంక్‌లో ఉద్యోగం చేసింది, మొదట ఈ గుంటూరులోనే ననీ, తాము ఈనాడు లండన్ పోతున్నపుడు ఈ గుంటూరులోనే గౌరవ సభ జరుగటం తమకు ఆనందదాయకముగా ఉన్నదనీ అన్నారు.

ఏ వర్గానికీ ప్రభుత్వం సుస్థిరజీవనాన్ని కల్పించగలుగడం లేదు

వాడపల్లి గ్రామబహిరంగసభలో జనసంఘంనాయకుల విమర్శ

వాడపల్లి, డిసెం 25

"మనకు స్వరాజ్యంవచ్చి 11 సంవత్సరములు పైదాటింది. యిన్నాళ్ళనుంచి కాంగ్రెసుపార్టీ దేశవ్యాప్తంగా పరిపాలిస్తుంది. భూస్వాములు, రైతులు, మధ్యతరగతి ప్రజానీకం కార్మికులు ఒకనాటికొకనాడు తమ సమస్యలు పరిష్కారం కాగలవనీ, ప్రభుత్వంవల్ల తమకు సుస్థిర జీవనం సిద్ధించగలదని ఓటిమివరులై నిరీక్షిస్తున్నారు. కాని నానాటికి విపరీతంగా పెరిగిపోతున్న ప్రభుత్వపు అవసరతవకవిధానాలవల్ల, అస్తవ్యస్త శాసనాలవల్ల ప్రజాభీష్టం పూర్తి కావడంలేదు కాగా వారికి కష్టాలు హెచ్చయి కాంగ్రెసు ప్రభుత్వం పట్ల తీవ్రమయిన అసంతృప్తి ప్రబలిపోతోంది. ఈనాడు మనం ఎక్కడచూచినా కాంగ్రెసుపై ఏహ్యభావాన్ని వ్యక్తంచేసే విమర్శలు బయలుదేరడానికి యిదేముఖ్య కారణం" అంటూ ఈమధ్య యిక్కడ ఏర్పాటుచేయబడ్డ పురజనులబహిరంగ సభలో శ్రీ బుద్ధవరపు వెంకటరత్నం ("జాగృతి" పత్రిక మాజీ సంపాదకుడు, ఆంధ్రరాష్ట్ర గ్రామోద్యోగుల సంఘ మాజీ ప్రధాన కార్యదర్శి) తమ ఉపన్యాసంలో కాంగ్రెసు ప్రభుత్వపు విధానాలను విమర్శించారు. సభకు శ్రీ మార్గంపురి వెంకటనరసింహాచార్యులుగారు అధ్యక్షత వహించారు. సభా ప్రారంభంలో శ్రీ పి. పి. వెంకటాచారి (స్థానిక జనసంఘ కార్యదర్శి) శ్రీ పి. వి.రమణమూర్తి [స్థానిక జనసంఘ అధ్యక్షులు, పంచాయితీబోర్డు ఉపాధ్యక్షులు) అధ్యక్షులను ప్రముఖ వక్తలను సభకు పరిచయం చేశారు సభను ప్రారంభించే ముందు ప్రత్యేక ఆహ్వానంపై వచ్చిన శ్రీయుతులు పుప్పుటూరి పున్నారావు తెల్లాకుల జాలయ్య ఎం.ఎల్.ఎ ప్రభృతులు ఉపన్యసించారు.

పట్టణ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కొత్త వెంకటేశ్వర్లు వందన సమర్పణతో సభ ముగిసింది.

శ్రీ ఎన్. కె. హరనాథ్ ప్రార్థన చేశారు. కొత్తపేట నియోజకవర్గంలో జనసంఘ ప్రచారంనిమిత్తం ఏర్పాటు చేయబడ్డ యీ సభకు తూర్పు గోదావరిజిల్లా జనసంఘ సహాయ కార్యదర్శి శ్రీ భమిడిపాటి వెంకటరత్నం గారు బి. ఎ. బి ఎల్. కూడా వచ్చారు. సుమారు గంటకుపైగా యిచ్చిన తమ ఉపన్యాసంలో శ్రీ వెంకటరత్నంగారు కాంగ్రెసుప్రభుత్వం వారి పన్నుల విధానం భూ సంస్కరణలు, మన వ్యవసాయ సమస్యలు. మన కార్మిక యజమానుల మధ్య సంఘర్షణలు మొదలగు ప్రముఖ విషయాలను ప్రస్తావించి వీటి పరిష్కారానికి ఏమాత్రం దోహదంచేయజాల నిపైగా ప్రజాజీవితానికి ప్రమాదకారకములయిన కాంగ్రెసు, కమ్యూనిస్టు ఆశయ, ఆదర్శ కార్యక్రమాలను తీవ్రంగా ఖండించి ప్రస్తుత పరిస్థితిలో జనసంఘం వంటి నిర్మాణాత్మక జాతీయ దృక్పథంతోను మన దేశ ప్రజల కష్టాలను రూపుమాపి సర్వ జనులకు సుఖశాంతులను ప్రసాదించడమే ఆదర్శంగా ఉంచుకొని పురోగమించే రాజకీయపక్షానికి తమ సర్వవిధ సహకారాలను యిచ్చి కొత్తపేట నియోజకవర్గంలో గ్రామస్తులను అర్థించారు. అధ్యక్షులు తుదిపలుకుల తర్వాత కార్యదర్శి వందన సమర్పణతో సభ ముగిసింది.

నవమ ఆంధ్రాభ్యుదయోత్సవములు

బహుమతి పొందిన నాటికలు, నటులు

హైదరాబాద్, డిసెం 25

డిసెంబర్ 18,19,20.21 తేదీలలో జరిగిన నవమ ఆంధ్రాభ్యుదయోత్సవములలో ప్రదర్శింపబడిన పదునాల్గు నాటికలలో ఈ క్రింది వారికి బహుమతులు ఇవ్వబడినవి. నాటికలకు న్యాయమూర్తులుగా శ్రీయుతులు డి సూర్యనారాయణస్వామి [సెక్రటరీ లా డిపార్టుమెంట్ - ఆంధ్రప్రదేశ్]; తాపి చాణక్య [సినీడైరెక్టర్]. రామినీడు [సినీ డైరెక్టర్] గారలు వ్యవహరించినారు.

ఉత్తమనాటిక 1:"పెళ్లిచూపులు"-గవర్నమెంట్ సాంకేతిక కళాశాల. ఉత్తమ నాటిక 2: "ఉల్టాసీధా"-ఉస్మానియా మెడికల్ కళాశాల, సర్వోత్తమనటుడు.పి రెనర్జి-ప్రభుత్వసాయం కళాశాల [హైదరాబాద్] సర్వోత్తమనటి: కుమారి ఉమాభాస్కరరావు-ఉస్మానియా మహిళాకళాశాల, వివిధ నాటికలలో ఉత్తమ నటనకు బహుమతులను పొందినవారు: లామార్నింగ్ కళాశాల-చక్రపాణి, లా సాయంకళాశాల-ఆర్. సాంబమూర్తి, వివేకవర్ధనీ డే కళాశాల- బి. నారాయణ, ఉస్మానియా మెడికల్ కళాశాల-ప్రభాకర రెడ్డి, లా నవంబర్ సెషన్ - సీతారామస్వామి, వి.వి సాయంకళాశాల-నర్సింహారావు. ఆర్.బి.సి.ఆర్. మహిళా కళాశాల - కుమారి అన్నపూర్ణ, ఉస్మానియా సైన్స్‌కళాశాల - భానుప్రకాశ్, ఉస్మానియా మహిళా కళాశాల - కుమారి ఉమా భాస్కరరావు. ప్రభుత్వ సాయం కళాశాల-పి. రెనర్జి, నిజాం కళాశాల - గాల్ రెడ్డి. జి. టి. కళాశాల-శ్యామసుందర్ .ఉస్మానియా అర్ట్సు కళాశాల - మధుసూదన్ రావు. బ్రదుకా కళాశాల - చలపతిరావు. ఆంధ్రాభ్యుదయోత్సవముల నిర్వహణ కమిటీవారు ఛీఫ్ వాలంటీర్ విక్రమ్ [నిజాం కళాశాల] కార్యదర్శతకు ప్రత్యేక బహుమతులను ప్రకటించినారు.

రెండు లక్షల టన్నుల బియ్యం సేకరణ

మద్రాసు, డిసెం 25

మద్రాసు రాష్ట్రంలో కొత్తపంట చేతికి వచ్చునప్పుడు రెండు లక్షల టన్నుల బియ్యాన్ని సేకరించుటకు మద్రాస్ ప్రభుత్వం నిర్ణయించినది. జనవరి 15 నుండి ఈ రాష్ట్రంలో కొత్తపంట చేతికి రాగలదు బియ్యం రకాన్నిబట్టి మణుగురు 15-50 నుండి రు 19 వంకు ఉండగలదని అభివర్ణిస్తున్నది. బియ్యం సేకరణ ఈ రాష్ట్రములో అన్ని జిల్లాలలో జరిగినను మిగులు జిల్లా అయిన తాంజూర్ లోనే ఎక్కువభాగం సేకరింపబడగలదని అధికారులు సూచిస్తున్నారు.



ఇది, బలహీనత, వ్యాధినుంచి కోలుకొనునప్పుడు, దీర్ఘ వ్యాధులందున్ను, పిల్లలకు పెద్ద వారికి జీర్ణించిన పేగుల అజీర్తికి ప్రత్యేకంగా ఉపయుక్తమైన బలవర్ధక టానిక్. ఆహార లోటువల్ల పుష్టిలోపముగల పిల్లలకు; బరువు తగ్గినప్పుడున్ను; మంచి ఆరోగ్యమునకు కావలసినట్టి ఇతర విటమిన్‌లను సమకూర్చే నిమిత్తమున్ను ఇది ప్రత్యేకంగా సిఫారసు చేయబడినది.

బెలిక్సిర్, ఫారిన్ ఏసిడ్, విటమిన్ బి 12 కూడినది.
బి కాంప్లెక్స్ బిళ్లలు (దక్కెర పొడుగబడినట్టివి)
బి కాంప్లెక్స్, ఐరన్ కూడినది (దక్కెర పొడుగబడినట్టివి) మరియు,
బి కాంప్లెక్స్ ఇంజెక్షన్‌లు.

నిర్మాతలు:
హైదరాబాద్ కెమికల్ అండ్ ఫార్మసుటికల్ వర్క్సు లి, హైదరాబాద్—దక్కన్.

PSHC-39





ఇప్పటికీ యింకా,
సేవచేయడమే మా ఆశయము!

నేడు మా కంపెనీ యంత్రములను, ఉపకరణములను మొ॥ వాటిని దిగుమతిచేయుటకు బదులుగా వాటిని దేశములోనే ఉత్పత్తిచేయు పెద్ద కంపెనీగా అభివృద్ధి పొందింది. అంతేకాక, వివిధ ఇంజనీరింగ్ శాఖలలో నిపుణమైన సర్వీసు నిచ్చుటలో పేరుగాంచింది. అయినా యింకా సేవచేయడమే మా ముఖ్య ఆశయము!

ఎంతో సామర్థ్యమైన సేవచేయుటకుగాను మా సంస్థలోని పారిభాషిక పరిజ్ఞానముగల ఉద్యోగులలో పెద్ద అర్హతలుగల ఇంజనీర్లు ఉన్నారు. వారిలో చాల మంది విదేశములలో ప్రత్యేకమైన తర్ఫీదు పొందేరు. మా మెకానిక్కులు పోవాయిపద్దనున్న మా స్కూలులో 4 సంవత్సరములు ప్రాథమిక సంకేతిక శిక్షణను పొందేరు.

నిపుణమైన తర్ఫీదునిచ్చే కోర్సులు: మా స్కూలులో మేము సరఫరాచేసే మిషీన్లను నడుపుట, నిర్వహించుట మరియు మరామత్తు చేయుట గురించి మా ఉద్యోగులకు శిక్షణ లభించును. ఇందులో యింతవరకు 400 మందికి పైగా శిక్షణ పొందేరు. కాంట్రాక్టరుల ఉద్యోగులకు కూడ పారిభాషిక శిక్షణను యిచ్చుటకు ప్రత్యేకమైన కోర్సులు కలవు. సంవత్సరమునకు ఒక సారి ట్రాక్టర్లు మరియు పెద్ద ఎర్త్ మువింగ్ మిషీన్లను నడుపుట మరియు నిర్వహించుటలో మిలిటరీవారికి కూడా పూర్తి శిక్షణ యివ్వబడుతోంది.

కావాలన్నప్పుడు సేవ: ఎప్పుడు చూచినా, 50 మంది వరకు ఇంజనీర్లు మరియు మెకానిక్కులు మా కాంట్రాక్టరులకు కావాలన్నచోట సర్వీసు చేస్తూంటారు! మాకు మైసూరు, ఆంధ్ర ప్రదేశ్ మరియు మధ్య ప్రదేశ్‌లలో సర్వీసుచేసే ఏర్పాట్లు కలవు. పెద్ద రిపేర్లు, ఓవర్‌హాల్స్ మరియు అరిగిపోయిన భాగములను మళ్లీ నిర్మించే పనులు బొంబాయివద్దనున్న పొవాయిలో మరియు మద్రాసులోగల మా ఆధునిక కార్ఖానాలలో చేయబడును.

ఇరువది సంవత్సరముల క్రితము బొంబాయిలో స్థాపింపబడిన లార్సెన్ అండ్ టూబ్రో లిమిటెడ్ వారమగు మేము పూర్వము ఎప్పటిపలె భావిలోకూడ మా కాంట్రాక్టరులకు సాటిలేని సేవ చేస్తాము. అంతేకాక, పంచవర్ష ప్రణాళికలను పూర్తిచేయుటకు సహాయపడే మెషీన్లను నిర్మించుట, సరఫరాచేయుట, పెట్టుట మరియు సర్వీసుచేయుట మొ॥ సేవల ద్వారా దేశమునకు మరియు జనులకు సేవచేయుటకు ఎదురుచూస్తాము.

లార్సెన్ అండ్ టూబ్రో లిమిటెడ్
పి. ఓ. బాక్స్ 278, బొంబాయి 1
బ్రాంచీలు: కలకత్తా • మద్రాసు • న్యూ ఢిల్లీ • బెంగుళూరు • కొచ్చిన్

- డెయిరీ మరియు రెఫ్రిజెరేషన్
- భూమిని చదునుచేయు మరియు వ్యవసాయ సామగ్రి
- డ్రిల్లింగ్ మరియు మైనింగ్
- పెద్ద మెషినరీ
- పారిశ్రామిక ఉపకరణములు
- విద్యుత్ పరికరములు మరియు స్విచ్‌గేర్
- సివిల్ ఇంజనీరింగ్
- యంత్రములను తయారుచేయు, పెట్టు మరియు సర్వీసుచేయు కాళలు

సేవే సఫలతకు మూలమంత్రము!

PSHC. 7398

త్రాగే బ్రతుకే చిల్లుకుండ

శ్రీ సాధు సుబ్రహ్మణ్యం

గ్రామదానమిస్తే చాలదు. గ్రామమే స్వరాజ్యమునకు నిలయం కావాలి. గ్రామరాజ్యములో తిండికి గుడ్డకు ఎవరికి లోటు ఉండరాదు. అందరికి యింతోఅంతో భూమి ఉండాలి. గ్రామంలో ఉన్న కష్టజీవులందరికి చేతినిండా పని, కడుపునిండా తిండి, ఒంటినిండా గుడ్డ తలదాచుకోడానికి నీడ ఉండాలి. శ్రమకంటే మించిన సంపదే మున్నది. కాబట్టి కాయకష్టానికి తగిన ప్రతిష్ఠ ఉండాలి. గ్రామము పాడిపంటలతో నిండి వర్ధిల్లాలి. స్వయం పోషకమై, స్వావలంబనమై ఆదర్శముగా మన గ్రామము ఉండాలంటే ముఖ్యంగా ఖాదీ కేంద్రముండితీరాలి. శుభికి నిలయం కావాలి. కనుకనే గాంధీమహాత్ముడు ఖద్దరు కంఠ ప్రాణముఖ్యమిచ్చి యున్నాడు. ఖద్దరు లేనిదే ఆర్థిక సమత సాధ్యమే కాదు. ఖద్దరే గ్రామరాజ్యానికి ప్రాణపదము. ఆంధ్రప్రదేశము ఖద్దరుకు పుట్టినిల్లు. పెట్టిందిపేరు. అందుకే బాపూజీకి ఆంధ్రదేశమంటే అంత ప్రేమ. బాపూజీ అంటే మనకంత భక్తి ఇది అని మేగా!

ఆంధ్ర ఖాదీకి ఒక విశిష్టత యున్నది. మన ప్రాంతములోనే మంచి ప్రతిష్ఠించును. ఇక్కడనే వీళ్ళ వారున్నారు. వడికేవారున్నారు. నేత నేసే నర్సరులున్నారు. రంగులు వేసే వారున్నారు. అద్దకమునకు పెట్టింపేరు. పదవ నంబరునూలు మొదలు పెంపువందల నంబరువరకు నూలూరి కళాపైపుణ్యముంది. అనన్యని పట్టు సాలనూలునేసే నేత కళాకారులు దులున్నారు. ఇటిలో తున్నవారికందరికి చేతినిండా పని, ఇది కళ్ళకు జీవన కళ; పవిత్రమైన వృత్తి. అన్నము ప్రాణరక్షణ కెంత ముఖ్యమో మానరక్షణకు గుడ్డఅంత కంటే ప్రముఖమైనదని నేరుగా చెప్పవలయునా?

ఎక్కువగా గ్రామములో ఉండేది రైతులు. వ్యవసాయమే ప్రధానమైన వృత్తి. అందరికి జీవనాధారము ఇదే దినమొదనే బంధుభావము, నీతి, సహకారయోగము, సహనము, కుటుంబ భావము మొదలగు దైవగుణము లన్ని సహజముగనే వికసించును. ఇంతమంది వృత్తులవారికి పని కలుగును. శ్రమకు తగిన జీవిక లభించును. తిండికి గుడ్డకు కొదవిలేకుండా పోవుటకుఅవకాశమున్నది. కనుకనే పూజ్యబాపూజీ దూరదృష్టితో విచారించియే ఖాదీకింత ప్రాధాన్యమిచ్చి యున్నారు. ఈ జగత్తునకు సూర్యనారాయణు డెట్లో ఖాదీ జగత్తుకు ఆధారము రాట్నమును టలో అత్యుక్తిలేదు. స్వదేశ మహాప్రతమునకు ఇదేమూలము. మనకదే స్వధర్మము. పరమ ధర్మము. సర్వోదయానికిదే సాధనము. అహింసకిది నిదర్శనము. సత్యాగ్రహానికి సాధనము. హింసలేకుండా, అవినీతి లేకుండా దోపిడీవిధానములేకుండా చక్కగా కలసిమెలసి నిరిగా శాంతిగా బ్రదుకుటకు రాజమార్గము కనుకనే ప్రతిసేవకుడు ప్రతి భారతీయుడు అరగంట తప్పక సూత్రయజ్ఞము చేయాలి. కనీసము ఖద్దరైన కట్టాలి. బాపూజీ శాసించినదిదే. మిల్లుబట్ట కట్టితే యింతమంది దీనుల నోటిలో దుమ్ముకొట్టినవి మనమా! ఇంతకంటే మహాపరాధ మేముండును.

ఇటీవల నేను దగనులాలుజోడే మొదలగు మిత్రులతో కలసి దాదాపు 200 మైళ్ళు కారులో ప్రయాణము చేసి తెలంగాణాలో యున్న "మెట్టపల్లి ఖాదీ కేంద్రమును దర్శించితిమి. ఇక్కడ మాకు ఖాదీయొక్క విరాట్స్వరూపమును కన్నులారా చూచే భాగ్యమబ్బినది పరమానందము పొందితిమి. చేతులు జోడించి నమస్కరించితిమి. ఈకేంద్రమెక్కడో మారుమూలనున్నది. దారిపొడుగునా దూదేకే కేంద్రములున్నవి. నూలు వడికే కేంద్రములున్నవి. ఆపింజారులను చూచితిమి రోజుకు రెండుమూడు రూపాయలు సంపాదించు కొనుచున్నారు. నూలు కుప్పలివ్వలుగా పడియున్నది. అవడికే రాట్నాలు చూచితిమి వారి స్థితిగతులు విచారించితిమి ఎక్కడనుండియో మిల్లు దూది తెప్పించి వికించుచున్నారు. తెల్లని దూది మల్లెపూవువంటి వికలు ముచ్చటగా యున్నవి. రకరక నంబరు నూలుతో నేసిన గుడ్డతానులు మూలు గుచున్నవి. చుట్టుప్రక్కల పల్లెలలో 20 వేలమంది నూలు వడికే వారున్నారు. 2 వేల మగ్గాలు పనిచేయుచున్నవి. కొన్నివందలమంది ఏకే వారున్నారు. రంగురేజాలున్నారు. ఎంతోమంది బట్టలు తెలుపుచేయుచున్నారు. ఎందరో అద్దకముచేయుచున్నారు నెలకు రు. 2లక్షల విలువగల ఖాదీ ఉత్పత్తి అగుచున్నది. సంవత్సరానికి 25 లక్షలఖాదీ తయారగుచున్నది. పెద్దపెద్ద భవనములున్నవి. రకరకములైన వస్త్రములు నాణ్యమైన సుందరమైన రీతిగా తయారగుచున్నవి. ఈ కేంద్రము పూజ్య బాజాజీవంటి పుణ్యాత్ముని తపోభూమి. సహస్ర బుద్ధివంటి సత్యనిష్ఠ గల ఖాదీసేవకుల సేవాక్షేత్రమిది. ఎంతోమంది నిష్ఠగల ఖాదీసేవకులు యిక్కడ పనిచేయుచున్నారు. ఇదంతాచూచి పరమానంద భరితులమై పోతిమి. ఖాదీ యొక్క సమగ్రస్వరూపము యిక్కడ ప్రత్యక్షమగును. ఎంతో దూరము నుండి పాదయాత్రికులై స్త్రీ, పురుషులు, పిన్నలు పెద్దలు చద్దిమూటలు కట్టుకొని వచ్చి నూలు కట్టలిచ్చి ఏకులు డబ్బుతీసికొని పోవుచుందురు వారమునకొకసారి పెద్ద సంత జరుగును. వేలకొలది దరిద్ర నారాయణులందరు విచ్చేయుదురు. అప్పుడీ కేంద్రము దరిద్రనారాయణులందరికీ అంకసాల! అదిచూచినవారికి తప్పకుండా ఖద్దరు యొక్క నిజస్వరూపము శ్రమదేవుల సాక్షాత్కారము లభించును. మహాత్ముని కరుణామయ స్వరూపము ప్రత్యక్షమగును. నిజముగా దీనుల పాలిటి వరదాన మీఖద్దరు. సందేహము లేదు.

ఇంతవరకు చాలా కష్టపడి లక్షలకొలది ఖాదీ యుత్పత్తి కేంద్రముగ మెట్టపల్లి ప్రఖ్యాతి పొందియున్నది. కాని సూక్ష్మదృష్టితో విచారించి చూచిన ఖాదీ తత్వము గాంధీతత్వము పూర్తిగా అర్థము చేసికొని జీర్ణము గావించుకొన్నట్లు మాత్రము మాకు బోధపడలేదు. అసలు మూలమునకింకా పోవలయును. వర్తకము చేయుటేగాదు మన కర్తవ్యము హృదయ పరివర్తన సంఘ పరివర్తనమునకు మూలము ఖాదీకావాలి.

ఎందుకొరకు ఖాదీని గాంధీమహాత్ముడు వరించెనో ధరించెనో చక్రముచే పట్టెనో, బోధించెనో, సాధించెనో దాని రహస్యము నింకను గ్రహింపలేకున్నాము. ఇది పరమహంస క్రియ. త్రికరణ శుద్ధిగా ఈశ్వరకార్యమని నమ్మి పనిచేయాలి ఖాదీలోనే నిర్మాణకార్యక్రమ సూత్రములన్నీ సాధించే శక్తి యున్నదని మనము గుర్తించి వర్తించాలి. అప్పుడుగాని ఖాదీ మహత్తు మనకుద్యోతకముగాదు. చూడండి మెట్టపల్లెలో అద్భుతమైన పవిజరుగుచున్నది గదా! దూది ఏకే వారు కష్టేది మిల్లుగుడ్డ. నూలాడికే అమ్ము కష్టేది మిల్లు గుడ్డ. నేతగాడు కష్టేది మిల్లు గుడ్డ. చాకలి కష్టేది, రంగురేజా కష్టేది వారు వీరనేల అందరూ మిల్లుగుడ్డలే కట్టుచున్నారు. ఇదేమి పాపమో! నిదినింద్యకర్మో లేక వంద్యకర్మో చెప్పండి? వారి జీవనోపాధికి మూలమైనదానినే గ్రహింపలేక, వారి నోట్లో వారే స్వయముగా దుమ్ము కొట్టుకొనుచున్నారు. ఎంత శోచనీయమయిన స్థితియో విచారించండి. ఎంత ఖాదీ యుత్పత్తి చేసిననేమి?, ఎన్ని లక్షలు సంపాదన కింద వారికివచ్చిననేమి వారికి ఖాదీ తత్వము యొక్కలేదు. ఖాదీ సేవకులది గ్రహించాలి- జాగ్రత పడాలి, శ్రద్ధ వహించాలి, వారికిది బోధించాలి. ఖాదీ మయము చేయాలి. వర్తకము కొరకు చేసే రోజులు పోయినవి. స్వావలంబన ఖాదీకి దోహదమివ్వాలి. స్వామి సేవక విధానము నన్నగిల్లి సోదర భావము పెంపొందాలి. శ్రమజీవుల నిత్యజీవన విధానంలో మార్పు కలిగించాలి. మిల్లు కూలీల వలె వీరి బ్రతుకుండరాదు. ఇరుకైన గుడిసెలే, ఆ చింపిరి గుడ్డలే, ఆ వెనుకటి వేషభాషలే కనుపించుచున్నవి. శాంతి లేదు. సంతృప్తి లేదు. శాంతి లేదు. యజమాని, సేవకుని వ్యత్యాసమే కానుపించును. సర్వోదయ దృక్పథములో పని జరిగితేనే ఈ విషమత నశించును. ఎక్కువ తక్కువలేని శోషణ విహీనమైన నవ సమాజ నిర్మాణమునకు ఖాదీ మూలకందము కావాలి. వీరందరు ఖాదీ సేవకులు, భక్తులు గాంధీ తత్వమును చక్కగా గ్రహించి పని చేయాలి. తెలియజెప్పాలి; ప్రోత్సాహమివ్వాలి.

ఇంతేకాదు ప్రతి పండించే రైతు వడికే అమ్మ వికే సాహెబు, నేతగాడు, రంగురేజా, చాకలి, మంగలి, ఎరుకల, మొదలగు వృత్తుల వారందరు తమ కష్టార్జితమును తినడానికి సోచుకోలేదు. ఇది విచారకరమైన విషయము. ఎంత సంపాదించినా ఏమి లాభము.

తెలంగాణాలో అందరు కల్లు తాగుదురు. వీరు వారసే విచక్షణ లేదు. లారీలమీద కల్లు పీపాలు తీసేసుచున్నవి. తెగ్రత్రగి రోడ్డు ప్రక్కనున్న చెట్లక్రిందపడి దొర్లుచున్నారు. ఇది మాకండ్లారాచూచిన సంగతి. మాకాంతో దుఃఖము కలిగింది. శ్రమజీవుల కష్టసుఖాలు సంపాదనయ త్రాగుడుక్రిందే పోవుచున్నది. ఖాదీ సేవకుల ప్రయత్నములవల్ల వారి సంపర్కమువల్ల కొంతవరకు మేలుగానున్నను ఇచ్చే లక్షలన్నీ మూడు పాళ్ళు కల్లుసారా త్రాగుడుక్రిందే పోవుచున్నది. వీరి సంపదంతా చిల్లుకుండలో పోసిననీరు చందమేయగుచున్నది. సంఘములో మర్యాదమున్నదనలేదు. దొంగతనానికి వ్యభిచారానికి హత్యలకుజూదము మొదలగు పాపకార్యములన్నిటికి మూలమైన ఈత్రాగుడు పిశాచమును ఈ బక్కానురుని హతమార్చినగాని నీతి వర్ధిల్లదు. శ్రమజీవుల కష్టాలుతీరవు. ఆంధ్రప్రదేశ ప్రభుత్వము ఎన్నిఘన కార్యాలు చేసినప్పటికిని మద్యనిషేధమును పూర్తిగా అమలులో పెట్టకపోతే నిష్ప్రయోజనమని చెప్పక తప్పదు. కాబట్టి గ్రామస్థులే స్వయముగా పూనుకొన్న ఖాదీ సేవకులు మద్యనిషేధమును గూర్చి నిత్యజాగరూకులై శ్రమజీవులను ఉద్ధరించి పుణ్యం కట్టుకొందురుగాక కల్లుత్రాగే వారి బ్రతుకే చిల్లుకుండ సుమా! కాబట్టి గ్రామదానమిచ్చినా! గ్రామములలో ముందుగా ఈ త్రాగుడు పిశాచమును నశింపచేయుటకై మన సుందరము ఏకమై దీక్ష పూనుదుము గాక!

అధిక్షేపధోరణి :

పిల్లిశతకము

రచన: అపూర్వకవి

ఇల నెంతొ కర్మ, క్రియయున్
గలిగియు దా కర్త దర్శనమ్మియని వా
క్యలతన్ బలె నీ చందము
బలమై, చాలగ చికాకు పరచునె, పిల్లీ!

కర్మయు, క్రియయునె అంతట
నుర్మిచూచు, కర్త యెందునున్ గనబడ; దీ
మర్మమ్ము తెలియరా; దే
చర్మాళులు నిన్ను పట్ట జాలవు; పిల్లీ!

కడవంత బొజ్జదేవుడు
కడువెరచును నిన్ను జూచి కాదే? కాదా
జడుసుకొని తనను బోర్లా
పడ ద్రోసెడు నెలుక జూచి; భళిరే! పిల్లీ!

పుట్టుదురు గాక బుద్ధులు,
గిట్టుదురే గాక వీసు క్రీస్తులు, గాంధీల్
తిట్టుదురు గాక; నీ కీ
పిట్టల దిను బుద్ధి పోదు పృథ్విని; పిల్లీ!

పంజరము లోని చిలుకను
మంజులముగ పల్కరింతు, మన్నింతువు; ఆ
పంజరము వెడలె నేనిన్
గంజిన్ ఉప్పు గల్లటుల నంజెదు; పిల్లీ!

పంజరము గల్గునపుడే
వెంజీకటి నైన చిలుక పెంపొందెదు; నా
పంజరము జారి పోయిన
అంజనమున కైన గాని అందదు; పిల్లీ!

జనతా యుగమిది, ఏదో
పని చేసుక బ్రతుక వలయు ప్రతి వాడును; నీ
పని నీవు చేసికొనుమా!
పని దొంగకు లేదు ఇహము పరమును; పిల్లీ!

పని దొంగ పనిని చేయడు,
పని చెరుపును కూయు గాడ్ధి పలె నెట నున్నన్;
పని మించు ఫలితమునకై
మునుకొని గోలిడుచు, మెరుకుములై; పిల్లీ!

పని చేయుము సంతృప్తిగ,
పని చేయుము తలిసి మెలసి ప్రజలందరితో;
పని చేత గాక, ఇతరుల
నని యేమి ఫలమ్ము? తెలియుమమ్మా! పిల్లీ!

పురుష వ్యాఘ్రమ్ముల కొక
బిరుదై, చందమున ముఖ్యవృత్తంబై శ్రీ
తరమౌ శార్దూలమునకు
గురువువు; నీ కేల చింత గుందగ? పిల్లీ!

పురుష వ్యాఘ్రు డనుచున్,
పురుష సింహు డనుచు, పురుష
పుంగవు డనుచున్,
నరుడు మృగము కాదలచును;
నరు డిందుకె శివుడు కాడు,
నమ్ముము; పిల్లీ!

ప్రాణములు తొమ్మిదుండియు,
మానితముగ పులికి మేన మామవె యయ్యున్,
పుని నీడ బ్రతికెడి
మాన విధి వ్రాత గాక యేమే? పిల్లీ!

తప్పుకొన లేని యెడ, సిం
హప్పిల్లగ మారి, యెదిరి హడలెత్తు నటుల్
నొప్పింతువు; చిత్త స్థితి
యొప్పున కీ వద్ద మగుదు పుర్విన్; పిల్లీ!

పిల్లివి దొడ్లో, సింహ
ప్పిల్లవు గదిలోన; సమయ వేదివి కనుకే
యెల్లెడల దిగ్విజయముగ
తెల్లవార్తు వీవు బ్రతుకు తీయగ; పిల్లీ!

ఒప్పైన జీడి గింజల
నిప్పుల లోనుండి తీయ నీదు కరమ్మున్
చొప్పించు కొతులున్నవి;
ఎప్పుడు నేమరక మెలగు మిలపై; పిల్లీ!

(నశేషము)

పొదుపు ఉద్యమము

భారతదేశపు భటులము మేము, భారత దేశము మనదెకదా!
భారత రక్షణ భారము మోతుము, భారత పరువును నిలపి సదా!!! భా!!

ప్రజాలికలతో పురోగమించు, ప్రభుత్వ దీక్షను చూడండీ!
పొదుపు డబ్బుయే ప్రజాభ్యున్నతికి, పొందుగ భోగ్యము అవునండీ!!

నిమ్నులన నిరుపేదరికమునకు నిధియే మూలము ధరలోనా!
స్వంత లాభమును కొంతమానుకుని, సాయము జేయుడీ మనలోనా!!

చిన్న మొత్తము పొదుపులే కొన్ని కోట్ల ద్రవ్యముగ కూడునయా!
రాగల జీవన పరిమాణములో శీఘ్రగమనమే సాగునయా!!

కూలీ కార్మిక స్త్రీ పురుషులు, కూర్చాలి డబ్బు తమ బిడ్డలకై
ఉద్యోగులు మరి వ్యాపారస్థుల, ఉద్యమమే భావి శ్రేయమునకై!!

సహజీవనమే కోరుచున్నవి, సర్వదేశములు ఈనాడూ!
సామరస్యమును నెలకొల్పుటకు, స్వార్థము వదలీ పోరాడూ!!

నిర్మాణాత్మక కార్యక్రమము, నీ ఒపగు పైనదే సాగుసురా!
ప్రాజెక్టులు మన భావి సంతతికి, ప్రాబల్యము చేకూర్చునురా!!

—బి. కాంతము

దేవుని చేతలు

శ్రీ టి. కృష్ణమూర్తి

దేవుడన్నిజేయు తెలియదు
యెవరికి
మనమె జేతుమనెడి మాట కల్ల
అన్ని దెలియుననుట యంతకు కల్లరా
మూఢమానసుండ మూగి నరుడ!

మాట వాడే యీయ మనము
బల్కుదుమని
యెఱుగలేవుగాని యెఱుపడనుము
కల్లమాటలెన్నొ కాననేలేవురా
మూఢమానసుండ మొద్దు నరుడ.

వర్షమిచ్చువాడు వాడె
యైయుండగా
కర్షకులకది యెట్టికార్యమగును
ధనము విద్య నిచ్చుదాత
యెవ్వండురా
మూఢ మానసుండ మొరటు నరుడ.

అందచందములును యన్ని వాడే
యిచ్చు
ఆయు ప్రాయములను యతడె
యిచ్చు
రోగపడనువాడె రోషమేమునదిరా!
మూఢమానసుండ మొండి నరుడ.

అన్ని పనులయందు నతడిచ్చినదె
నేర్పు
దానిలోని నీవు దగిలియుండి
యింతయై నగనక యెసరుటయేరా
మూఢమానసుండ మొండి నరుడ.

ముందు వచ్చుదాని మొదటిపేరుగ
యెసు
యెసుగనుట్లెల్లముందు నెరిగినదియె
యెసుగజేయువాడు యెవ్వడో
యెడరు.

మూఢమానసుండ ముద్దు నరుడురా

(5 వ కాలం తరువాయి)

టమే ఈప్రదర్శన ప్రధాన శిక్షయని వ్యవసాయ విభాగం దర్శకుడు హామిల్టన్ బి. కక్ అన్నారు. భారతీయ వాణిజ్య మండలులలో, సంఘాలతో ఇతోధికంగా వ్యాపార సంబంధాలు పెంపొందింప చేసుకోవడమే అమెరికా వాణిజ్య బృందం లక్ష్యమని కూడా ఆయన తెలియజేశారు.

వరి అన్నానికి బదులు అదే మాదిరిగా వండటానికి వీలయ్యే తెల్ల బంగారు రంగు గోధుమ అన్నం బుల్లోర్‌ను కూడా అక్కడ ప్రదర్శించారు. ఆ గోధుమ రవ్వను బియ్యంతో ఇష్టమొచ్చిన పాళ్లలో కలిపి మామూలు పద్ధతిన వండవచ్చును. అది పిల్లలకు, వృద్ధులకు, బలహీనులకు, విద్యార్థులకు, కార్మికులకూ అందరికీ ఎంతో బలవర్ధకమైన ఆహారంగా ఉంటుంది.



"ఇండియా - 1958" ప్రదర్శనం సమగ్ర స్వరూపాన్ని యీ చిత్రములో చూడవచ్చును. 123 ఎకరాల విస్తీర్ణంలో యీ ప్రదర్శనాన్ని యేర్పాటు చేశారు. భారతావని బహుముఖంగా సాధిస్తున్న అభ్యుదయాన్ని వివరించే తొలి జాతీయ ప్రదర్శన యిదే.

అమెరికాలో లఘుపరిశ్రమలప్రగతి

ఢిల్లీ ప్రదర్శనంలో భారత కుటీర పరిశ్రమలకు ఉపకరించే పలురకాల పద్ధతుల నిరూపణ

న్యూఢిల్లీలో మథుర రోడ్ ప్రక్కనున్న ఫిరోజ్ షా కోట్లా మైదానంలో నిర్మించిన మూడు బిరోడెనిక్ డోమ్(డేరా)లలో అమెరికన్ లఘు పరిశ్రమల ప్రదర్శనాన్ని యేర్పాటు చేశారు. దానిలో 20 రకాల పరిశ్రమల శాలూకు ఉత్పత్తి, అభివృద్ధి నీ, పనివాళ్ళు రాబడి పొచ్చుదలనూ చక్కగా ప్రదర్శించారు. అక్కడి కార్మిక ప్రదర్శనలో అమెరికన్ కార్మికులు ఉత్పాదనకు ఎలా దోహద మిస్తున్నారో చూపించారు. వ్యవసాయక ప్రదర్శనలో పాలు, గోధుమ సోయా బీనుల పదార్థాల విలువలను విశదీకరించారు.

ఆ ప్రదర్శనలోని లోహపురేకుల విభాగంలో గ్రామ సీమలకూ, జన సంఖ్య స్వల్పంగా ఉన్న ప్రదేశాలకు ఎద్దుబండిపై సులువుగా తరలించ వీలయ్యే ఒక వెల్డింగ్ కర్మాగారాన్ని ప్రదర్శించారు. నాగళ్ళూ, వ్యవసాయ పనిముట్లూ గృహోపకరణాలు మరమ్మతు చేయడానికి ఆ సంచార కర్మాగారం ఎంతో పనికి వస్తుంది. ఒక్క వ్యక్తి నిర్వహించ వీలయ్యే ఆ కొలిమిని ఒక చోటు నుంచి మరో చోటుకు తేలికగా తీసుక వెళ్ళవచ్చును గనుక, అది భారతీయ ఆర్థిక వ్యవస్థకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది-

బొక్కెన్లు, అన్ని రకాలైన డబ్బాలు, సూర్యదర్శన కుంపట్లు (సోలార్ ఓవెన్స్), ట్రంకు పెట్టెలు, అందమైన రకరకాల పెట్టెలు, లోహపు రేకులతో తయారు చేసేందుకు చేతితో పనిచేసే సాధనాలు గ్రిని కూడా ఆ లోహపు రేకుల కర్మాలయ విభాగంలో చూపెట్టారు.

24 అంగుళాల వెడల్పు గల 16 గాజు లోహపు రేకును కత్తిరించగల పెద్ద కత్తెరను అమెరికాలో తయారైన పనిముట్ల ప్రదర్శనలో ఉంచారు. దానితో యంత్ర సహాయం లేకుండా చేతితోనే రేకులు కత్తిరించవచ్చును. ఆ ప్రదర్శనలో అనుకొన్న ఆకారంలో రేకును మట్టే లోహపు రోలింగ్ యంత్రాన్ని కూడా చూపెట్టారు. లోహపు పెట్టె తయారు చెయ్యడానికి రేకును చతురస్రాకారంగానూ, రేకు అంచులను వంచే ఫింగర్ బ్రేకును, లోహపు రేకులలో 6''×6'' నాచ్ నని 16 గాజువరకూ కత్తిరించే నాచర్‌ను కూడా ప్రదర్శించారు. రేకును నూటిగా కత్తిరించడానికి, అనేక రకాల రూపాలలో తయారు చెయ్యడానికి గూడా అనాచర్ పనికి వస్తుంది.

లోహపు రేకు భాగాలబ్లాకింగ్, డ్రాయింగ్, ఎంబోజింగ్, మొదలైన వాటికి పనికి వచ్చే పంచ్‌ని కూడా అక్కడ ప్రదర్శించారు. అదిలోహపు రేకులకు 4'' రంధ్రాలుచేయగలదు.

లోహపు రేకు భాగాలు రెండింటిని పూజింగ్ ద్వారా వెల్డు చేసే స్పాట్ వెల్డర్‌ను అక్కడ ప్రదర్శించారు. సోల్డర్‌లును వినియోగించడం వల్ల అయ్యే అధిక ఖర్చు ఈవెల్డర్ వల్ల ఎంతో తగ్గిపోవడమే కాక, త్వరగానూ మన్నికగానూ పని అవుతుంది.

ఇండియాలో లోహపు రేకు పాత్రల వినియోగం పెరిగిపోతూ ఉండటం వల్ల ఈ చిన్న తరహా పరిశ్రమ ఈ దేశంలో ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.

ఈ యంత్రాలయాన్ని సుమారు 17 వేల రూపాయిలలో స్థాపించవచ్చు. దీనిని 10 మంది నిర్వహించగలిగితే, దానిలో తయారైన అమ్మకం, పంపిణీ మొదలైనవి చేయటానికి 30 మందికిపైగా కావలసివస్తారు.

"మానవ సేవలో సూర్యుని ప్రముఖ పాత్ర" అనే ప్రాతిపదికపై ఈ అమెరికన్ చిన్నతరహా పరిశ్రమల ప్రదర్శనలో సూర్యరశ్మి శక్తిని ప్రదర్శించారు.

సూర్యశక్తినుంచి ఉష్ణాన్ని, విద్యుచ్ఛక్తిని జనింపచేసేటందుకు పనికి వచ్చే యంత్రాలను ఇక్కడ చూపెట్టారు. సూర్యశక్తివల్ల అత్యధికోష్ణం జనింపచేయగలిగే మూడు పరికరాలను మొట్టమొదటి వరసలో ప్రదర్శించారు. "సోలార్ ఫర్నేస్" యంత్రంలో బాగా పాలిష్ చెయ్యబడిన పెరాబాలిక్ రిఫ్లెక్టర్ ద్వారా ఒక ఫోకల్ స్పాట్‌మీద సూర్యకిరణాలను కేంద్రీకరింప చేస్తారు. అక్కడి పడికి సాధారణ లోహాలలో చాల వరకు కరిగిపోతవి. 'హెలియోస్టాట్' అనే కదిలే అద్దంవల్ల సూర్యుడు ఆకాశంలో పయనిస్తున్నప్పుడు ప్రొద్దు తిరుగుడు పూవులాగా తిరుగుతూ చలనంలేకుండా ఉండే కేంద్రీకరణ పరికరంమీద సూర్యకిరణాలు పడేటట్టు చేస్తుంటుంది.

రెండువేల సంవత్సరాల క్రితము ఆర్కిమెడీస్ తనపైకి దాడివస్తున్న శత్రు నౌకాదళం తెరచాపలకు నిప్పు అంటుకొనేటట్టుచేసి వారు పలాయనం చిత్తగించేటట్టు చెయ్యగలిగిన విధానాన్ని సూక్ష్మ రూపములో తయారుచేసి "సోలార్ షూటింగ్ గ్యాలరీ"ని ప్రదర్శించారు. ప్రపంచ చరిత్రలో సైనిక యుద్ధావసరాలకు సూర్యశక్తిని ఉపయోగించిన ఉదంతం అదొక్కటే. గాజు, ప్లాస్టిక్‌తో తయారు చెయ్యబడిన కటకాలను ఉపయోగించి చిన్న చిన్న అత్యధిక ఫోకల్ స్పాట్‌లను ఉత్పత్తి చేసిన చిన్న తరహా కొలిమిలనుకూడా అక్కడ ప్రదర్శించారు. అమెరికాలో ఆభరణాలు తయారు చెయ్యడంవంటి నగిషీ లోహ పరిశ్రమలలో వీటిని ఉపయోగిస్తుంటారు.

సూర్యశక్తితో వంటచేసే విధానాన్ని రెండు చేద్దేరు రకాల కుంపట్లద్వారా ప్రదర్శించారు.

ఎండ బాగా ఉన్న రోజుల్లో మామూలు పొయ్యిమీద వండుకొనే పదార్థాలన్నింటినీ ఆ కుంపట్లమీద వండుకోవచ్చు. అవి వెంటనే 350 ఫారన్‌హైట్ డిగ్రీల ఉష్ణాన్ని జనింపచేయగలవు. వాటిని ప్లయిఉడ్, గాజు, అల్యూమినంతో తయారు చేస్తారు. ఎండ కాచినప్పుడల్లా వంట చేసుకొనేటందుకు ఆ కుంపట్లు ఎంతో సులువుగానూ, భద్రంగానూ, ఉపయోగకరంగానూ ఉంటవి.

సంవత్సరంలో చాలా కాలం సూర్యరశ్మితో గృహ కృత్యాలకు కావలసిన నీడి నీళ్ళు కాచుకొనేటందుకు తగిన సోలార్ వాటర్ హీటరును కూడా ప్రదర్శించారు. సాధారణ కుటుంబానికి కావలసిన వేడినీళ్ళు దానితో కాచుకోవచ్చును. ఎండ లేని సమయాల్లో ఇన్సులేటెడ్ స్టోరేజ్ టాంక్‌లో వేడినీళ్ళనిలవచేసి వాడుకొంటూ ఉండవచ్చును.

సోలార్ స్టిల్స్‌ద్వారా సూర్యశక్తిని ఉపయోగించి, ఉప్పు నీటినుంచి మురికి నీటినుంచి స్వచ్ఛమైన నుంచి నీరు తయారు చేసుకొనే విధానాన్నికూడా చూపించారు. డాక్టర్ పెల్కిన్స్ తయారుచేసిన సమూహ ప్రకాశం జెట్-హీట్ కంపెనీ నిర్మించిన ఒక స్టిల్‌ను అక్కడ ప్రదర్శించారు. ఈ రంగంలో అది అత్యంత ఆధునిక పరికరమనవచ్చును.

లూస్ ఏంజెలెస్‌కుచెందిన హాన్సన్ ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్‌తయారు చేసిన సూర్యశక్తి పోర్టబుల్ రేడియో రిసీవర్లను ఇండియాలో తొలిసారిగా ఇక్కడ ప్రదర్శించారు.

బెల్ టెలిఫోన్ లేబొరేటరీస్ ప్రదర్శనలో టెలిఫోన్లు చెవిటివారికి వినికిడచేసే సులభ్రవణ పరికరాలు, చిన్న మోటార్లుసూర్యశక్తితో ఎలా పని చేస్తవో చూపించారు.

సూర్యశక్తి ప్రదర్శన అంతటిలోకి చెప్పుకోతగింది సోలార్ లిథనింగ్ పోస్టు. పెద్ద తరహా సూర్యశక్తి బ్యాటరీ పనిచేసే అత్యధిక శక్తిగల జెనిత్ సర్వతరంగ రేడియో సెట్‌నుఅక్కడ చూపెట్టారుఇండియా వాణిజ్య ప్రదర్శన కోసం హాన్సన్ ఎలక్ట్రానిక్స్‌సంస్థ దీనిని నిర్మించింది.

వ్యవసాయ ప్రదర్శన శాలలో ఆధునిక పద్ధతులలో తయారు చేయబడిన గోధుమ, పాలు, సోయా బీనులపదార్థాలుప్రముఖంగాఉన్నవి

అమెరికాలో పాలు, సోయా బీనులు, గోధుమ పదార్థాల ప్రయోజనాలను ప్రత్యక్షంగా తెలియచేయ

(5 వ కాలం చూడుడు)



అమెరికా లఘు పరిశ్రమల ప్రదర్శనకు రాయబారి ఎల్స్‌వర్త్ బంకర్ ప్రారంభోత్సవం చేసినప్పటి చిత్రం.

నేడు 2 ఆటలు: 5-0, 9-15 గం॥

చలనచిత్ర చరిత్రలో ఎన్నడూ తెరనలంకరించని అద్భుత చిత్రము.

Cecil B. DeMille's

THE TEN COMMANDMENTS

ది టెన్ కమాండ్‌మెంట్స్

పంచరంగుల చిత్రము

PLAZA - ప్లాజా

Secunderabad. సికింద్రాబాద్.

ఫోన్: 6555.

ప్రవేశరుసుము:- రు. 3/50 మరియు రు. 3/- లకు మాత్రము.

ప్రతి రోజు ఉ॥ 11-0 గం॥ నుండి 1-0 గం॥ వరకు అడ్వాన్సు బుకింగ్.

రు. 3/50. 3/-. 1/80 & న. పై. 90/-

8 వ యుసంక్త వారము.

హోమి వాడియా వారి

జింబో

(హిందీలో పూర్తి పంచరంగుల చిత్రము)

తా॥ చిత్రా, ఆజాద్ (జింబో) కృష్ణకుమారి, అచలసహదేవ్.

ప్రభాత్ & అలంకార్

హైద్రాబాద్. సికింద్రాబాద్.

నేడు 3 ఆటలు: 3-15, 6-15 మరియు 9-30 గం॥

కాంప్లిమెంటరీలు రెల్లవు.

(Cima) చిత్రా రిలీజ్.

హైద్రాబాద్‌కు రాక

మరియొక పర్యాయము మీ బాధా నివారణకొఱకు సంప్రదించండి.

కవిరాజ్ పండిట్ దుర్గాదత్త శర్మ వైద్య వాచస్పతి ప్రపంచ ప్రఖ్యాత దివ్యౌషధము

"నవరత్నకల్ప"

కనిపెట్టిన వారు

హైద్రాబాదు (తిరుగుప్రయాణంలో) నందు ప్రతి నెల 27 వ తేదీన సా॥ 4-0 నుండి 7-30 వరకు.

28 తేది ఉ॥ 7-30 నుండి మధ్యాహ్నం 12-30 వరకు.

తాజ్‌మహల్ హోటల్ కింగ్‌కోఠిరోడ్.

(ఫోన్: 5591) నందు కలిసి సలహా పొందవచ్చును. కార్యక్రమం తప్పకుండుటకు వీరు విమానములో ప్రయాణము చేసెదరు.

గుండెజబ్బు, అజీర్ణవ్యాధులు, నెత్తురు చెడిపోవుట, లుకోడర్మా, బోదకాళ్లు, ఉబ్బసము, మొలలు, అతిమరుపు, హిస్టీరియ, అతిమూత్ర వ్యాధి, మొదలగు దీర్ఘవ్యాధుల నిర్మూలనకు "నవరత్నకల్ప" వాడండి.

Navaratna Kalpa Pharmacy

Julundur City (India)

అద్భుతమైన 8 వ సంయుక్త వారము

ఉత్తమ సంగీతము, మహత్తర ఘట్టములు గల ఉత్తమ కథావస్తువు.

అమియా చిత్రా వారి

* డివెక్టివ్ *

తా॥ ప్రదీప్‌కుమార్, మాలాసిన్హా, కె. ఎన్. సింగ్, దేశిఇరాని, ధుమల్, జానీవాకర్.

దర్శకత్వం: శక్తిసామంత్. సంగీతం: ముకుల్ రాయ్.

రాయల్ & మనోహర్

హైద్రాబాదు సికింద్రాబాదు

నేడు 3 ఆటలు:- 3-30, 6-30 మరియు 9-30

(Trupix) శ్రీరామ్ పిక్చర్స్ విడుదల.

నాణ్యమైన 4 వ సంయుక్తవారము.

జయంతి పిక్చర్స్ పెళ్లినాటి ప్రమాణాలు

నటవర్గము:- నాగేశ్వరరావు, జమున, రంగారావు, రాజసులోచన, ఆర్. నాగేశ్వరరావు.

దీపక్ మహల్ హైద్రాబాద్. ప్యారడైజ్ సికింద్రాబాద్.

రాజరాజేశ్వరి - వరంగల్.

నేడు 3 ఆటలు: 2-15, 6-00 మరియు 9-30 గం॥

(Cima) నవయుగ రిలీజ్.

రేడియో

హైద్రాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

శని వారం, డిసెంబర్ 27

ఉ॥ 6-30 సుప్రభాత్ (భ), 6-35 కార్యక్రమవివరణ, 6-40 భక్తిరంజని, 7-00 తె. వా, 7-15 కర్ణాటకసంగీతం (విజయవాడనుండి రిలే) 7-45 సంగీత శిక్షణ 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 బాలానందం 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 ఎమ్. బాలమురళీకృష్ణ (ఎ.భ) 1-00 "వనితావాణి" (విజయవాడనుండి రిలే) 1-30 జి-ఎమ్-ఖాన్: సారంగి 1-50 తె-వా, 2-00 నిలయ విద్వాంసుడు: ఘజల్ 2-10 ఉ-వా 2-20 నిలయ విద్వాంసుడు. హిందూస్థానీ గాత్రసంగీతము, 2-40 జి.ఎమ్ ఖాన్: సారంగి 3-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 "నగరవాణి", 7-00 తె-వా, 7-15 సురిమేతో! హాస్యనాటిక [ఉర్దూ] రచన: అజహర్ అఫ్సర్ 7-30 వయోలిన్: నిలయవిద్వాంసుడు 7-45 సంసార్ చక్రి వార్తాస్రవంతి [హిందీ] బంకట్ లాల్ ఓర్గాన్ 8-00 హైదరాబాద్ బివలె, 8-15 సుగమ్‌సంగీత్ [ఎ-భ], 8-30 రేడియో న్యూస్ రీల్ 8-40 విరామసంగీతము 8-45 చిత్రి జగజ్ (భ), 9-00 ఆం-వా, 9-15 ఉ-వా: 9-30 అఖిలభారత సంగీతకార్యక్రమం (ఢిల్లీనుండి రిలే), 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైద్రాబాద్-బి

42.02 మీ (7140 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె 9-00 ప్రసార సమాప్తి.

30.86 మీ (9720 కిలోసై)

మ॥ 12-30 హైదరాబాద్ ఎ వలె 1-50 తె-వా, 2-00 బొమ్మరిల్లు: పిల్లల కార్యక్రమము (విజయవాడనుండి రిలే) 3-00 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

60.14 మీ (4988 కిలోసై)

సా॥ 6-00 హైద్రాబాద్ ఎ వలె 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము లోకాభిరామాయణం 7-30 "సంగీతోత్సవము" (మద్రాస్ నుండి రిలే) 8-00 ఆంగ్లంలో చర్చాగోష్ఠి 8-15 హైదరాబాద్ ఎ వలె, 9-00 ఆం-వా, 9-15 "హాస్యవల్లరి" (విజయవాడనుండి రిలే) 9-30 హైద్రాబాద్ ఎ వలె, 11-00 ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం, 6-35 ప్రసార తరంగిణి 6-40 భక్తిరంజని, 7-00 తె-వా, 7-15 ఆకాశవాణి రికార్డింగ్ 7-45 సంగీతశిక్షణ [హైదరాబాద్ నుండి రిలే]. 8-00 ఆం-వా, 8-15 హిం- వా, 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 1-00 వనితావాణి 1-30 అబ్దుల్ కరీమ్‌ఖాన్(భ), 1-50 తె-వా, 2-00 బొమ్మరిల్లు 3-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 5-50 సంగీతోత్సవము [మదరాసు నుండి రిలే], 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 'సంగీతోత్సవం' [మద్రాస్ నుండి రిలే], 8-00 ఆంగ్లంలో చర్చాగోష్ఠి 8-15 "సంగీతోత్సవము" (మద్రాస్ నుండి రిలే) 8-30 రేడియో న్యూస్ రీల్, 8-40 "సంగీతోత్సవము" [మద్రాసునుండి రిలే] 9-00 ఆం-వా 9-15 హాస్యవల్లరి 9-30 అఖిల భారత సంగీత కార్యక్రమము [ఢిల్లీ నుండి రిలే,] 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

పెడనబోర్డు ఎలిమెంటరీ పాఠశాల

క్రీడా సామగ్రి సరఫరా

హైద్రాబాద్, డిసెం 25

మెట్రిగో రెండ్, క్యారంబోర్డు, పింగ్‌పాంగు బోర్డు, చదరంగం, ఫ్రోబాల్, స్కిప్పింగు తోళ్ళు వగైరా రు- 400 విలువగల సామగ్రి బందరు తాలూకా పెడనలోని బోర్డు ఎలిమెంటరీ బాలుర పాఠశాలకు సప్లయి చేయబడింది. దీనిగాను రు. 200 ల సామగ్రి గూడూరు బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసరు యిచ్చారు. మిగిలినది పెడన గ్రామస్థులు విరాళంగా యిచ్చారు. గూడూరు డెవలప్‌మెంట్ ఆఫీసరు శ్రీ వి వెంకటేశ్వరరావు గారు ప్రారంభోత్సవం చేశారు. గ్రామ ప్రముఖుడు శ్రీ బి. కుమారస్వామిగారు జాతీయ జెండా ఎగురవేశారు. బహిరంగసభ జరిగింది.

బ్లాకుల్లో సాంఘికవిద్యా కార్యక్రమాలు

హైద్రాబాదు, డిసెం 25

రాష్ట్రంలో బ్లాకులసంఖ్య ఎక్కువవుతున్నందున, వాటిలో సాంఘిక విద్యా కార్యక్రమాలు త్వరితగతిలో జరుగుటకై ప్రభుత్వం దిగువ అధికారాలను జిల్లా కలెక్టర్లకు యిచ్చింది.

కుట్టు కేంద్రాలలో, శిక్షణ పొందని లేక కొంతకాలం పొందిన ఉపాధ్యాయినులను నెలకు 10 నుండి 30 రూపాయల ప్రతిఫలంతో నియమించుట. పూర్తికాలం పని చేయుటకై శిక్షణ పొందిన వారిని 40-2-80 స్కేలులోనూ, సంగీత ఉపాధ్యాయినులను పూర్తికాలమైనా, కొంతకాలం పనికైనా శిక్షణ పొందినా లేకున్నా నెలకు 10 నుండి 30 వరకు ప్రతిఫలముతో నియమించుట.

లేఖావళి

పే కమిటీ సిఫార్సులు: ఉపాధ్యాయుల అధోగతి

ఆర్యా!

నేడు రేపు నేడు రేపు అనుకుంటూ ఊరించిన పేకమిటీ సిఫార్సులు ఉన్న ఆశను కాస్త నిరాశగా మార్చివేశాయి. అందులో ఉన్న సిఫార్సులు ముఖ్యంగా 4వ తరగతి ఉద్యోగులు, చిన్న తరగతి గుమాస్తాల బడిపంతుళ్ళకై సిఫార్సుచేసిన స్కేళ్లు ప్రజాస్వామ్యానికే సవాలు చేసినట్లుగా ఉన్నాయి. రోజురోజుకు ధరలు పెరుగుతూ జీవనవ్యయ పరిమాణము పెరుగుతున్న యీ రోజుల్లోని మధ్యతరగతి కుటుంబాల పరిస్థితులు యేమాత్రం పేకమిటీవారు దృష్టియందుంచుకొనలేదు. ఇందులో ఉపాధ్యాయులకు సిఫార్సుచేసిన గ్రేడ్లు మరీ శోచనీయముగా ఉన్నవి.

మిడిల్ ట్రైనింగ్ వాళ్లకై సిఫార్సుచేసిన గ్రేడు రు 80-6 0ని చూడండి. పూర్వపు హైద్రాబాదు ప్రభుత్వ హయాములో వీరికున్న గ్రేడు రు54-98-న్నర. ఇక మెట్రిక్ ట్రైండు వారికి వీరు చేసింది 45-120; నాడు రు 81-180 తీరా చూస్తే నాటికంటే నేడు జీవన ప్రమాణం హెచ్చిపోయింది. చిన్నతరగతి గుమాస్తా విద్యార్హత మెట్రిక్ ఉంటే 60-120 ఇంక్రిమెంటు సంవత్సరానికి 2 రూపాయలు. ఇక ఉపాధ్యాయునికి ట్రైనింగ్ పొందిన వానికి రు45-120 గ్రేడు, ఇంక్రిమెంటు 55 రూపాయలు పెరిగే వరకు 2 రూపాయలు! ఒకే సమాజములో ఉంటూ పరువు ప్రతిష్ఠలకోసం ప్రాకులాడుతూ సమాన జీవనవ్యయ పరిమాణం కలిగి ఒకే దేశ కాలపరిస్థితులలో ఉంటున్నవారికి ఒకే పేకమిటీ, అందులో దేశసంక్షేమానికై కృషి చేసే నాయకులచేత యింత ఘోరతమ్యాన్ని చిన్న చూపును వ్యక్తపరిచిందే అని విచారం కలుగుతున్నది.

ఇట్లు

ములార్కపురం వీరయ్య

సంగారెడ్డి.

నాటుసారా పట్టుబడి

సికింద్రాబాద్, డిసెం 25

ఎక్సైజు ఇన్‌స్పెక్టర్ బషీరొద్దిన్ అతనిపార్టీ సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ వద్ద గతరాత్రి నాటుసారాను తీసుకొని వెళ్ళుచున్న కారును పట్టుకొన్నారు. ఈ కారులోగల అమర్ సింగ్ సయ్యద్ నబి, నరసింహ అను వారలు అరెస్టు చేయబడినారు.

ఐ.ఓ.బి. వారి 3 సంవత్సరాల

స్పెషల్ సేవింగ్స్ సర్టిఫికెట్లలో మీడబ్బు పెట్టుబడి పెట్టండి

* ఆరు నెలల కొకసారి వడ్డీ తీసుకొనవచ్చును.
* పరిపక్వకాలమునకు ముందే, అంతవరకు చేరిన వడ్డీ నష్టపోకుండ, మీ సొమ్ము వాపసు తీసుకొనవచ్చును.
* సామాన్యమైన వడ్డీ రేటుకు అప్పులు తీసుకొనవచ్చును.
* రు 50, 100, 500, 1000 మొత్తాలలో లభించును.

పూర్తి వివరాలకు మీ సమీపమున గల బ్రాంచీలో అడగండి.

ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ లిమిటెడ్, మద్రాసు

చైర్మన్ ఎం. పిటి. ముత్తయ్య

జనరల్ మానేజరు ఎ. పి. దొరైకన్ను

10క్రి 56

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లిమిటెడ్.,

హెడాఫీస్: అపోలో వీధి, పోర్టు బొంబాయి 1.

విజయవాడ బ్రాంచి: రాంగోపాల్ వీధి

పూర్తి బ్యాంకింగు సర్వీసులకు

* కరెంటు & సేవింగ్స్ బ్యాంకు ఎకౌంట్లు
* కాల్ & ఫిక్సెడ్ డిపాజిట్లు
* 3 సంవత్సరముల క్యాష్ సర్టిఫికెట్లు
* అప్పులు, ఓవర్ డ్రాఫ్టులు & క్యాష్ క్రెడిట్‌లు
* విదేశీ మారకము
* సేఫ్ డిపాజిట్ వాల్ట్స్
* బిల్లుల వర్చేజి లేక డిస్కౌంటు చేయుట

మొ॥

జనరల్ మేనేజర్: ఎఫ్. కె. ఎఫ్. నారిమన్

టెండరు నోటీసు

ఆంధ్రప్రదేశ్, హైవేసు డిపార్టుమెంటు

ది. 16-1-59 తేది శుక్రవారం సాయంకాలం 3-30 గంటలవరకు సూపరింటెండెంట్ ఇంజనీరు హైవేసు కాకినాడవారి ఆఫీసులో యీ దిగువ వ్రాయబడిన పనులకు సీలువేసిన టెండర్లు తీసుకొనబడును. ఆ రోజు సా॥ 3-45 గంటలకు టెండర్లు తెరువబడును.

టెండరు షెడ్యూలు 27-12-58 నుండి 12-1-59 వరకు యీ క్రింద నుదహరించబడిన టెండర్లు ఖరీదు దిగువ వ్రాయబడిన డివిజనల్ ఇంజనీర్ హైవేసు వారిపేర III యితర రెమిటెన్సుకు చెల్లింపులో చలానాకట్టి రశీదు పెట్టిన వారలకు యివ్వబడును.

ఈ సొమ్ము నేమి పరిస్థితిలోను వాపసు యివ్వబడదు.

లంప్‌సం టెండరు పద్ధతిమీద యీ క్రింది కంట్రాక్టు నిర్ణయించబడును.

నెం.	పని పేరు	టెండరు షెడ్యూలు ఖరీదు	డివిజనల్ ఇంజనీరు పేరు	ప్రథమ ధరావత్తు సొమ్ము	పని పూర్తి చేయు కాలం
		రు. న పై.		రూ.	
1.	తణుకుమీదుగా పోవుచున్న దమ్మెను లంకల కోడేరు రోడ్డు సెక్షన్ 1 మై. మొదలు 5/7 వరకు రోడ్డు అభివృద్ధిచేయుట.	25.50	ఏలూరు	5,500	ఒక సంవత్సరం
2.	దమ్మెను లంకలకోడేరు మైళ్ళు 1/7 నుండి తణుకు అత్తిలిరోడ్డు 2/4 వరకు భూపయ్య డ్రయిన్ ప్రక్క రోడ్డు చేయుట	20.40	,,	3,500	,,
3	గోస్తనది వెంకయ్య కాలువమీద మైళ్ళు 20/1 లో వంతెన కట్టుట.	25 50	,,	5,000	,,
4.	భీమవరం మునిసిపాలిటీలో పామర్రు పాల కొల్లురోడ్డు మైళ్ళు 52/0-1 వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జికి ఇరు ప్రక్కల రోడ్డుచేయుట.	15 80	,,	8,100	,,
5.	గంగవరము అంగరరోడ్డు మైళ్ళు 8/1-2 వద్ద చేకినదిపై వంతెన కట్టుట.	25 50	కాకినాడ	3,700	,,
6.	అనకాపల్లి మాడుగులరోడ్డులో మైళ్ళు 9/1 వద్ద ఉన్న వంతెనను విశాలపరచుట.	25 50	విశాఖపట్టణం	7,700	,,

సం.

16-12-58

సూపరింటెండింగ్ ఇంజనీర్ తరఫున, హైవేస్. సర్కిల్ 1, కాకినాడ.

నేడే 50 వ రోజు

కుటుంబముల ఆనందపరచుచున్న అత్యుత్తమ చిత్రము.

సంగీతా వారి

ఇంటి గుట్టు

(తెలుగు)

తా॥ సావిత్రి, ఎన్. టి. రామారావు, రేలంగి, గుమ్మడి, రాజసులోచన, ఆర్. నాగేశ్వరరావు, పుష్పవల్లి, సూర్యకాంతం, మహంకాళి వెంకయ్య.

దర్శకత్వం: వేదాంతం రాఘవయ్య

సంగీతం: ఎమ్ ఎస్. ప్రకాశ్.

రహత్ మహల్ & రీగల్

ముషీరాబాద్. హైద్రాబాద్.

నేడు 3 ఆటలు: 2-45, 6-0 మరియు 9-30 గం॥

2 వ వారము: సుందర్ - ఖమ్మం.

3 వ వారము; నాగేశ్వర్-కొత్తగూడెం. రాధాకృష్ణ-మహబూబ్‌నగర్

(Trupix) శ్రీమియా విడుదల.

నేటి రాత్రి నేటి రాత్రి

ప్రేక్షకులచే అన్ని థియేటరులు క్రిక్కిరిసిపోవుచున్నవి

ఎమ్. జి. ఎ. ప్రొడక్షన్సు

'పతిపరమేశ్వర్'

తా॥ నిరూపరాయ్, మన్‌హర్ దేశాయ్, సబితాఛటర్జి, మహేష్.

దర్శకత్వం: మనూదేశాయ్. సంగీతం: అవినాష్ వ్యాస్.

చిత్రా - సికింద్రాబాద్. అశోక్ - హైద్రాబాద్.

నేడు 3 ఆటలు:- 3-30, 6-30 మరియు 9-30 గం॥

జగత్ పిక్చర్స్ విడుదల

హైదరాబాద్ ఆస్‌బెస్టోస్ సిమెంట్ ప్రొడక్ట్స్ లిమిటెడ్

నోటీసు

హైదరాబాద్ ఆస్‌బెస్టోస్‌సిమెంట్ ప్రొడక్ట్సు లిమిటెడ్ యొక్క సర్వసభ్య సమావేశము సికింద్రాబాద్ (ఆ. ప్ర.)లో, 72 సరోజినీదేవిరోడ్ యందు అల్లాడిన్ భవనములోగల కంపెని రిజిస్టర్డు కార్యాలయము నందు శనివారము 1959 సం॥ జనవరి 17 వ తేదీ సా॥ 4-00 గంటలకు ఈ క్రింది విషయములు చర్చించుటకుగాను జరుగునని ఇందుమూలముగా తెలియ చేయడమైనది: -

(1) ఆడిటెడ్ బ్యాలెన్సుషీట్ మరియు 1957 సం॥ డిసెంబర్ 31 వ తేదీతో అంతమైన సంవత్సరమునకు చెందిన లాభనష్టముల పట్టికనూ (ప్రాఫిట్ అండ్ లాస్ అకౌంటీ) మరియు డైరెక్టర్ల రిపోర్టును పరిశీలించి అమోదించుట.

(2) విరమించుచున్న డైరెక్టర్లపదవులలో తిరిగి డైరెక్టర్లనునియమించుట.

(3) వ్యావహారిక సంవత్సరమునకు ఆడిటర్లను నియమించి, వారివేతనమును స్థిరపరుచుట,

(4) ఈ క్రింది తీర్మానములను మార్పుతో గాని లేక మార్పులు లేకుండా గాని "ప్రత్యేక తీర్మానములు" గా అంగీకరించుట.

"కంపెని యొక్క రిజిస్టర్డు కార్యాలయమును సికింద్రాబాద్‌లో 72, సరోజినీ దేవిరోడ్ యందు అల్లాదిన్ భవనము నుండి, హైదరాబాద్ (18) లో సనత్‌నగర్ యందు గల కంపెనీ కార్యాలయమునకు మార్చుటయు, మరియు ఈ విషయములో కావలసిన తగుచర్యలను తీసుకొనుటకు మేనేజిమెంటుకు అధికారమిచ్చుటకు తీర్మానించడమైనది."

"1958 సం॥ అక్టోబరు 31 వ తేదీన వాటాదార్లచే అంగీకరింపబడిన నెం 3: ప్రత్యేకతీర్మానములో మేనేజింగ్ ఏజెంట్లతోగాని లేక వారికి సంబంధించిన అనుచరులతోగాని వారికి చెందిన స్టాఫ్ క్వార్టర్ల కిరాయిని తీసుకొనుటకు, కంపెనీతోచేసిన ఒడంబడికలు ఈ తీర్మానములో ఇమిడియున్నట్లు భావించవలసినదిగా తీర్మానించడమైనది."

ప్రత్యేక తీర్మానములు గల నోటీసుల నకళ్ళు మరియు విశదపఱచు వ్యాఖ్యానము చట్టము ప్రకారము వాటాదార్లకు వారిచ్చిన కడపటి అడ్రసుకు పంపడమైనది.

బోర్డువారి అనుమతిన

హైదరాబాదు ఆస్‌బెస్టోస్ సిమెంట్ ప్రొడక్ట్సు లిమిటెడ్ తరపున

సికింద్రాబాద్, తే॥ 23-12-1958 } యస్. వైద్యనాథన్ కార్యదర్శి. (కంపెని చట్టము)

నోటు :- (i) సమావేశమునకు హాజరై మీటింగు యందు ఓటుచేయుటకు హక్కుగల సభ్యుడు, తన తరపున హాజరై, ఓటు చేయుటకు ఒక ప్రతినిధిని నియమించుటకు హక్కుగలదు ఇట్టి ప్రతినిధి కంపెనీ సభ్యుడుగా ఉండవలసిన అవసరములేదు.

(ii) కంపెనీ సభ్యుల రిజిస్టరు 1959 సం॥ జనవరి 10 వ తేదీ నుండి 17 వ తేదీ వరకు (రెండురోజులు కలుపుకొని) మూసియుంచబడును.

కావలి కానుపూరు కాలువ స్కీము

ప్రభుత్వం చేపట్టుటకు ఆందోళన లేవదీయ ప్రజాపార్టీ సంకల్పం

హైదరాబాద్, డిసెం 25

కావలి- కానుపూరు కాలువస్కీము మంజూరికి ఆందోళనను లేవదీయగల మని ఆంధ్ర ప్రజాపార్టీ వైస్ చైర్మన్ బట్టా రామకృష్ణారెడ్డి ఎం. ఎల్. ఎ. ప్రకటించారు. ఇందుకు అవసరమైన కావలి తాలూకాలలో అహింసాత్మకమయిన పన్నులఎగవేత ఉద్యమాన్ని ప్రారంభించుటకు లేక ఈ సమస్యపై అసెంబ్లీ సభ్యత్వానికి రాజీనామా ఇచ్చి తిరిగి ఉపఎన్నికకు నిలబడుటకు వీరు ఉద్దేశిస్తున్నారు.

ఈ స్కీమును నాగార్జున సాగర్ ప్రాజెక్టుతో ముడిపెట్టుటకు మారుగా ప్రత్యేకంగా చేపట్టవలసినదిగా కన్వర్సేన్ కమిటి సూచించినదని ప్రకాశం మంత్రివర్గ హయాంలో ఇది కేంద్రానికి సిఫారసు చేయబడినదని ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాతగూడా ఈ స్కీముగూర్చి రాష్ట్ర ఇరిగేషన్ మంత్రి కేంద్ర ఇరిగేషన్ డిప్యూటి మంత్రి హామీ ఇచ్చారని వీరు సూచించారు. ఈ స్కీము క్రింద లాభపడే రైతులు దీనిఅమలుకు తరి ఎకరానికి రు- 100 చొప్పున, ఖుష్కి రు- 150 చొప్పున వాయిదా పద్ధతిపై చెల్లింప సిద్ధంగా ఉన్నారని తెలిపారు. కావలితాలూగాడెవలప్‌మెంటుబోర్డు ప్రతినిధివర్గం గూడా ఈ సందర్భంలో ప్లానింగ్ కమిషన్‌ను కలిసినది.

శ్రీ ఆంజనేయ యువజనసంఘం

సికింద్రాబాదు, డిసెం 25

హమ్మత్‌పేట పోస్టు బోయిన్‌పల్లి సికింద్రాబాదులోగల పైసంఘము శ్రీజి. పాండుగారి అధ్యక్షతన సమావేశమై 1959 సంవత్సరమునకు ఈ క్రింద పేర్కొనబడిన నూతన కార్యవర్గమును ఎన్నుకొన్నది.

అధ్యక్షులు: సి. నరసింహులు, ఉపాధ్యక్షులు: టి. లక్ష్మీనారాయణ, కార్యదర్శి: యం. శ్రీనివాస్ రావు, కోశాధికారి: జి పాండు. గ్రంథసంచాలకులు: పి. కృష్ణ. సభ్యులు: పి. సనానంద్, పి. శంకయ్య, పి. సత్యనారాయణ, యల్. యం. భిక్షపతి, పి. ముత్యం, యం. పాండు జి. యాదయ్య, యం. మల్లయ్య, యం సిమ్మయ్య.

ప్రఖ్యాత మ్యూజిక్ డైరెక్టర్ ఇనాక్ఖాన్ ఖురేషికి మొన్న 12 సాంస్కృతిక సాహిత్య క్రీడా సంస్థలు సన్మానాన్ని జరిపాయి.

హోంశాఖా మాత్యులు శ్రీ కె. వి రంగారెడ్డిగారు కారులో హనుమకొండ, ఆలేరు, నార్కెట్‌పల్లి, నల్లగొండ, విజయవాడ, గుడివాడ, బందరు ప్రాంతాలు పర్యటించి జనవరి 1వ తేదీ మధ్యాహ్నం 12-30 గంటలకు హైదరాబాదు చేర్తారు.

వ్యభిచార నిర్మూలన చట్టం

హైదరాబాద్, డిసెం 25

జంటనగరాలలోని నగర మేజిస్ట్రేట్లు, విజయవాడ, నెల్లూరు, సికింద్రాబాదులలోని బాలనేరాల కోర్టుల మేజిస్ట్రేట్లు, రాష్ట్రంలోని మున్సిఫ్‌లు, మున్సిఫ్ మేజిస్ట్రేట్లు అందరికీ వ్యభిచార నిర్మూలన చట్టమును అమలు పరిచే అధికారాలను ప్రభుత్వం మంజూరుచేసింది.

నేటి రాత్రి

నేటి రాత్రి

ప్రేక్షకులు పత్రికలు అద్భుతముగా పొగడుచున్నవి.

కావ్యమైన పాటలు, మహత్తరమైన కథావస్తువుతో కుటుంబముల ఆకర్షించు గాథ.

తస్వీరిస్తాన్ వారి * పంచాయత్ *

తా॥ పండరీబాయి, శ్యామ, రాజ్‌కుమార్, జబీన్, నజీర్ హుసేన్, కన్హయలాల్, కుల్‌దీప్‌కౌర్, అమర్‌బాబు, దేశి ఇరాని, నూతన నటుడు మనోజ్.

సంగీతం: ఎఖ్‌బాల్ ఖురేషి (హైదరాబాద్) దర్శకత్వం: లేఖ్‌రాజ్ భక్రి.

ప్లేబ్యాక్ గాయకులు: ఆశాభాన్‌స్లే, మహమ్మద్‌రఫీ, లతామంగేష్‌కర్.

దిల్ షాద్- హైదరాబాదు. & మినర్వాటాకీస్- సికింద్రాబాదు.

నేడు 3 ఆటలు: 3-30, 6-30 మరియు 9-30 గం॥

దిల్ షాద్ ప్రయివేట్ లిమిటెడ్ విడుదల.

నేటి రాత్రి

నేటి రాత్రి

ఓ. పి. నయ్యర్

ఆడుగడుగునా నవ్వించి ఆనందపరచుచున్న ఉత్తమ హాస్యరస చిత్రము

మిక్కిలి అందమైన "క్యాక్" "ఎన్" రోల్ డ్యాన్సునుచూచి ఆనందించండి.

నటరాజ ప్రొడక్షన్స్ మిస్టర్ కార్టూన్ (ఎమ్.ఎ.)

హాస్యనట చక్రవర్తి: జానీవాకర్.

--: నటబృందము :--

*శ్యామ *రాజ్‌మెహర *మహమూద్ *బైజ్‌శర్మ *షీలావాజ్ *మినోముంతాజ్ *కుమ్‌కుమ్

దర్శకత్వం వేద్‌మదన్. లిరిక్స్: హస్‌రత్‌జైపురి.

సంయుక్త ప్రారంభము:

ప్యాలెస్ హైదరాబాద్, శుక్ర, శని, ఆదివారములు: 4 ఆటలు: 12-30, 3-30, 6-30, 9-30 గం॥

కమల్ హైదరాబాదు. శుక్ర, శని, ఆదివారములు: 3 ఆటలు: 3-30, 6-30 & 9-30 గం॥

అజంతా సికింద్రాబాదు

సెలక్టు పిక్చర్స్ సర్క్యూట్ విడుదల

Trupix

నేడే సాయంత్రము 3-30 నుండి మహోజ్వలమైన ప్రారంభము

1. లక్ష్మి టాకీస్ విజయవాడ
2. వెంకటేశ్వర టాకీస్ నెల్లూరు
3. గైటి టాకీస్ తెనాలి
4. షా మహల్ ఏలూరు
5. న్యూ సిటీ టాకీస్ గుంటూరు
6. శ్రీరామా టాకీస్ రాజమండ్రి
7. సినిమా మెజిస్టిక్ లిమిటెడ్ కాకినాడ
8. సెల్కో టాకీస్ విశాఖపట్టణం
9. పూర్ణా టాకీస్ విజయనగరం
10. సాగర్ టాకీస్ మచిలీపట్టణం
11. మినర్వా ఆర్టుథియేటర్ భీమవరం
12. రాధాకృష్ణా టాకీస్ కర్నూలు
13. వెంకటేశ్వరా టాకీస్ అనంతపురం
14. ముబారక్ టాకీస్ బళ్ళారి
15. సాగర్ టాకీస్ హైదరాబాద్
16. రాజేశ్వరీ టాకీస్ సికింద్రాబాద్
17. మార్కండేయ టాకీస్ వరంగల్
18. పద్మా టాకీస్ మైసూరు
19. మినర్వా అండ్ హైహింద్ బెంగ్లూరు
20. శ్రీ టాకీస్ తుంకూరు.
21. మూర్తి టాకీస్ దేవగిరి.
22. ఇంపీరియల్ టాకీస్ హాసన్.
23. దక్కన్ టాకీస్ హుబ్లి.
24. దక్కన్ టాకీస్ గదగ్.

డిస్ట్రిబ్యూటర్స్: ఆంధ్ర: పరమేశ్వరీ ఫిల్మ్స్ ప్రయివేట్ లిమిటెడ్ - విజయవాడ. సీడెడ్: విజయా పిక్చర్స్ - గుంటూరు. నైజాము: చిత్రలేఖ - సికింద్రాబాద్.

సాగర్ హైదరాబాద్. & రాజేశ్వరి సికింద్రాబాద్.

నేడు 3 ఆటలు: 3-30, 6-45 మరియు 10-00 (చమ్రియాతిలిక్) రేపటినుండి 3 ఆటలు, 2-30, 6-00 మరియు 9-30 గం.

Edtied Printedand Published by N. NarothamReddy M A for the Golkonda Publication Ltd at the Golkonda Press Hyderabad A. P.)